మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 158 | ఆదివారం 14 - 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028



## తుని బాలిక అదృశ్యం ఘటనపై పవన్ కల్యాణ్ ఆరా...





# కొట్టుకుందామా ! కూర్చొని మాట్లాడుకుందామా !

2లో



బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 13:

## శిల్పాకు ఎమ్మెల్యే బుడ్డా సవాల్

## నియోజకవర్గ ప్రజలంతా నా కుటుంబసభ్యులే..

## ఉనికి కోసమే శిల్పా రాజకీయ విమర్శలు

కొట్టుకుందామా! కూర్చొని మాట్లాడుకుందామా! రెండు ఆప్షన్లు నీకే ఇస్తాను! ఇదేదో సింహ సినిమాలో బాలకృష్ణ చెప్పిన డైలాగు అనుకుంటే పొరపాటు పడినట్లే! ఈ డైలాగు చెప్పింది మరెవరో కాదు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి. రాజకీయ ప్రత్యర్థి, మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి పై రాజకీయ విమర్శనాస్త్రాలు సంధించారు. గత నెల 18 వ తేదీ నుండి బండి ఆత్మకూరులో శిల్ప చక్రపాణి రెడ్డి, పెట్రో మంటల చాటున బుడ్డా పై రాజకీయ విమర్శలు చేశారు. ఆనాటి నుండి రాజకీయ మంటలు చెలరేగాయి. సుని పెంట ఇళ్ల పట్టాల విషయంలోనూ ఒకరిపై నొకరు రాజకీయ విమర్శలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో బుడ్డా పై శిల్పా చేసిన రాజకీయ విమర్శలకు తట్టుకోలేక కొందరు టిడిపి కార్యకర్తలు శిల్పా ఇంటిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ సంఘటన తర్వాత, శిల్ప రాజకీయ విమర్శలు చేయడంలో వాతావరణం వేడెక్కిపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్నుపోటు పాలనకు రెండేళ్ల సందర్భంగా శిల్ప మళ్లీ బుడ్డా పై రెచ్చిపోయారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శనివారం ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి సంబంధించి బూతులు ఏజెంట్లు క్లస్టర్లు ఇన్చార్జి లతోపాటు పార్టీ శ్రేణులతో ఆత్మకూరులో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో శిల్పా తనపై చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ, ఆవేశంతో నిప్పులు చెరిగారు.

# గడువుకు ముందే పంజాబ్ ఎన్నికలు



- పార్టీ కార్యాకర్తలు ప్రచారంలోకి దిగండి
- నవంబర్‌లోనే ఎన్నికలు జరిగే ఛాన్స్
- ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సంకేతాలు

పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు గడువు కంటే ముందుగానే జరిగే అవకాశం ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

# పెట్టుబడులే లక్ష్యం



## సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్‌లో పర్యటించనున్నారు. జూన్ 14 నుంచి సాగే ఈ పర్యటనలో రాష్ట్రానికి, ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు సమీకరించడంపై ఆయన ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇందుకోసం రేపు ఉదయం బెంగళూరు నుంచి ఆయన సింగపూర్‌కు బయలుదేరి వెళ్లనున్నారు. ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పలువురు ఉన్నతాధికారులు కూడా ఈ పర్యటనకు వెళ్లనున్నారు. పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో పాటు ఆ దేశ ఉప ప్రధాని, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్, విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, హోం మంత్రి షణ్ముగమ్ వంటి కీలక నేతలతో

- సింగపూర్ పర్యటనలో కీలక భేటీలు
- సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం
- అమరావతి నిర్మాణంపై సుర్బానా జురాంగ్ సంస్థతో చర్చలు
- 2026 సీఐఐ భాగస్వామ్య సదస్సు
- రోడ్‌షోలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

# ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

## విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోదీ



భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత

# మద్యపాన నిషేధం పేరుతో దోపిడీ

- వైసిపి ప్రభుత్వ హయంలో పెద్ద ఎత్తున అక్రమాలు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి విమర్శలు



# రెండేళ్లలోనే కూటమి ప్రభుత్వం విఫలం

- నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయన్న బొత్స
- రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని విమర్శ
- సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయని నిలదీత



# ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాలు విడుదల చేసిన లోకేశ్..

- ఆర్జీయూకేటీ ఆరేళ్ల బీటెక్ కోర్సు ప్రవేశాల ఫలితాలు విడుదల
- 202627 విద్యా సంవత్సరానికి 4,040 మంది విద్యార్థుల ఎంపిక
- ఎంపికైన వారిలో 96.7% మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే
- గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యమన్న విద్యాశాఖ మంత్రి లోకేశ్
- ఎంపికైన విద్యార్థులు తీస్త్రబన్.ఐఐ వెబ్‌సైట్ నుంచి లేఖలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు



ఆంధ్రప్రదేశ్‌లోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో ప్రవేశాలకు సంబంధించిన ఫలితాలు విడుదలయ్యాయి.

## కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు



# నిరసనలో డ్యాన్సులు, గాడిదలతో హంగామా.. ఇదా మీ రాజకీయ సంస్కారం?



## వైసిపి పై మంత్రి ఫరూక్ ఆగ్రహం

## డీఎస్పీ పై న్యాయ విచారణకు సిద్ధం: వైసిపి ఆరోపణలను తిప్పికొట్టిన మంత్రి ఫరూక్

## నంద్యాల అభివృద్ధి పై వైసిపి దుష్ప్రచారం మానుకోవాలి : మంత్రి ఎన్ఎండీ ఫరూక్

# టీఎంసీలో ముదురుతున్న సంక్షోభం..

- టీఎంసీలో ముదురుతున్న అంతర్గత సంక్షోభం
- కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌తో సుదీప్ బందోపాధ్యాయ భేటీ
- ఎన్డీఏకు మద్దతిచ్చేందుకు సిద్ధమైన 20 మంది టీఎంసీ ఎంపీలు
- లోక్‌సభ స్పీకర్‌ను కలిసి ప్రత్యేక బ్లాక్‌గా గుర్తించాలని కోరనున్న తిరుగుబాటు వర్గం
- పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత మొదలైన విభేదాలు



# నంద్యాలలో 'ఆపరేషన్ వజ్రప్రహార్'





**డ్రోన్ కెమెరాలతో పోలీసుల విస్తృత తనిఖీలు....**

**గంజాయి, నిషేధిత మాదకద్రవ్యాల నియంత్రణే లక్ష్యం**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు**

**నంద్యాల క్రైం, జూన్13(నంది పత్రిక):-** నంద్యాల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక నిఘా పెట్టింది. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం. జావళి ఐపీఎస్ సూచనలతో శనివారం తెల్లవారుజామున నంద్యాల పట్టణంలో 'ఆపరేషన్ వజ్రప్రహార్' కార్యక్రమాన్నిఅత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, సిబ్బంది ఆధ్వర్యంలో ఈ విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, గూడ్స్ షెడ్, బొగ్గు లైన్ మొదలైన సమస్యాత్మక ప్రాంతాలను పోలీసులు పూర్తిగా జల్లెడ పట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పోలీసులు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించారు. నిందితులు లేదా అనుమానితులు తప్పించుకోకుండా ఉండేందుకు డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి ఆపరేషన్‌ను పర్యవేక్షించారు.

రైల్వే స్టేషన్ పరిసరాల్లో తిరుగుతున్న ప్రతి ఒక్కరిని, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నంద్యాల జిల్లాలో గంజాయి మరియు ఇతర నిషేధిత మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా, వాడకంపై ఉక్కుపాదం మోపుతామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. యువత భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## దోమకాటు ప్రమాదకరం - పరిసరాల శుభ్రతతో దోమల నివారణ.

**సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ.**



**గోపవరం జూన్ 13: (నంది పత్రిక):**దోమకాటు ప్రమాదకరమని, పరిసరాల శుభ్రతతోనే దోమలు నివారణ అవుతాయని సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ అన్నారు. గోపవరం మండల పరిధిలోని డాక్టర్ అంబేద్కర్ బాలికల గురుకులం స్కూలులో దోమల నివారణకు ఏసియన్ స్ప్రేయింగ్ జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ, వేసవి సెలవులలో తమ పరిధిలోనున్న ప్రతి హాస్టల్లో స్ప్రేయింగ్ చేయడం జరిగింది. పరిసరాలను శుభ్రంగా నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. దోమలను లార్వాదశలోనే నివారించాలన్నారు .గ్రామ, పట్టణాలలో లార్వా, ఫీవర్, డయేరియా పై ప్రతిరోజు వైద్య సిబ్బంది, తాము సర్వే నిర్వహిస్తున్నమన్నారు. అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులను నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని గాంధీనగర్ సూపర్వైజర్ శివరామిరెడ్డి అన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత భోజనానికి ముందు హ్యాండ్ వాష్ చేయిస్తున్నామన్నారు. విద్యార్థినులలో ముఖద్వారా క్యాన్సర్ రాకుండా ,వారికి హెచ్ పీవీలను వేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భానుమతి, హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు, వెంకటసుబ్బయ్య, స్కూల్ సిబ్బంది, వైద్య సిబ్బందిలో పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్స్ లకు బయో మెడికల్ వ్యర్థాల పై అవగాహన కార్యక్రమం

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్టాఫ్ నర్సులకు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బయోమెడికల్ వ్యర్థాల వర్గీకరణ మరియు వాటి సక్రమ నిర్వహణపై అధికారులు వివరించారు. పసుపు రంగు డబ్బాలో శరీర అవశేషాలు, రక్తంతో కలుషితమైన వ్యర్థాలు, ఎరుపు రంగు డబ్బాలో ప్లాస్టిక్ బయోమెడికల్ వ్యర్థాలు, తెలుపు రంగు డబ్బాలో సూదులు మరియు ఇతర పదునైన వస్తువులు, నీలం రంగు డబ్బాలో గాజు వ్యర్థాలను వేయాలని సూచించారు. అలాగే తెలుపు రంగు షార్ప్స్ కంటైనర్‌లో ఒక శాతం హైపోక్లోరైట్ ద్రావణం తప్పనిసరిగా ఉండేలా చూడాలని తెలిపారు.కాగా, ఇదివరకే శానిటేషన్ సిబ్బందికి బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా, తాజాగా స్టాఫ్ నర్సులకు కూడా ప్రత్యేక శిక్షణ అందించారు. విధులు నిర్వహించే సమయంలో ముఖం, ముక్కు, కళ్లను చేతులతో తాకరాదని, చేతులను శుభ్రంగా కడుక్కునే వరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా, జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. బయోమెడికల్ వ్యర్థాల సక్రమ నిర్వహణ ద్వారా సంక్రమణ వ్యాధులను నివారించవచ్చని, వ్యక్తిగత భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని, ఆసుపత్రి పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీ.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ పి. పద్మజ, డిప్యూటీ సీ.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ వి. పద్మజ, అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ ఎం.వి. కిరణ్ కుమార్, గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్ గౌరి, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ టి. సంపత్, స్టాఫ్ నర్సులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## యోగాతో ఆరోగ్యకరమైన జీవనం సాధ్యం.

**యోగా పోటీలకు విశేష స్పందన.**

**కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి .**



**తిరుపతి బ్యూరో చీఫ్ జోన్ 13 నంది పత్రిక** యోగాతో ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం కచ్చపి ఆడిటోరియం లో నిర్వహించిన యోగా పోటీలకు విశేష స్పందన లభించింది. యోగాంధ్ర -2026 లో భాగంగా శనివారం కచ్చపి ఆడిటోరియంలో పలు విభాగాల్లో పోటీలను నిర్వహించిన పోటీలను డిప్యూటీ కమిషనర్ అమరయ్య తో కలసి కమిషనర్ పరిశీలించారు. పలువురు యోగా గురువులు జడ్జిలుగా పాల్గొని యోగాలో ప్రతిభ కనపరిచిన వారిమి గుర్తించడం జరిగిందని తెలిపారు. జూనియర్స్, యంగర్స్, సీనియర్స్ మూడు కేటగిరిలుగా యోగా పోటీలు నిర్వహించామని తెలిపారు. వార్డు స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపుతామని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిస్తే రాష్ట్ర స్థాయిలో పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే లక్ష్యంతో ఈ యోగా పోటీలను నిర్వహిస్తున్నామని తెలుపారు. ఈ యోగా పోటీల్లో నగరపాలక సంస్థ రెవిన్యూ ఆఫీసర్స్ సేతు మాధవ్, రవి, యోగా గురువులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతిలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభ: అశేష జనసంద్రం





## ప్రతి ఇంటికీ సుపరిపాలన, సంక్షేమం: రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**నంది పత్రిక కర్నూలు బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన "నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం" విజయోత్సవ సభ అశేష జనసంద్రమైంది. ఎన్డీఏ ప్రభుత్వ సుపరిపాలనకు మద్దతుగా రాష్ట్ర నలుమూల నుండి ప్రజలు భారీగా ఈ సభకు తరలివచ్చారు.ఈ చారిత్రాత్మక విజయోత్సవ సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో దూసుకుపోతోందని కొనియాడారు. "నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం" అనే నినాదంతో ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ చేరుతోందని ఆమె స్పష్టం చేశారు."రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఒకవైపు అభివృద్ధిని, మరోవైపు సంక్షేమాన్ని సమాంతరంగా తీసుకెళ్తున్న ఘనత మన ఎన్డీఏ ప్రభుత్వానికే దక్కుతుంది. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు నాయకత్వానికి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. దానికి ఈ రోజు తిరుపతిలో తరలివచ్చిన జనసంద్రమే నిదర్శనం" అని పార్వతమ్మ పేర్కొన్నారు.విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి, అలాగే మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి తన పదవులే నిదర్శనమని, రాబోయే రోజుల్లో ప్రభుత్వం మరిన్ని రికార్డు స్థాయి విజయాలు సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయోత్సవ సభలో కూటమి ప్రభుత్వ ముఖ్య నేతలు, కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు



**నంది పత్రిక ఆత్మకూరు...** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరుపట్టణంలోని ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సును టిడిపి లీడర్లకు కార్యకర్తలకు వివరించడం జరిగింది గత రెండు సంవత్సరాల నుండి టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వము ఏర్పడినప్పటి నుండి ఎన్నికల మేనిఫెస్టో ఆధారంగా ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగునీరుకు తాగునీరుకు జీవనాడి అయినటువంటి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తూ అలాగే అమరావతిలో రాజధాని నిర్మాణము పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన వాటి గురించి తెలియజేశారు రాబోయే కాలంలో కూడా ప్రభుత్వం పల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారని తెలియజేస్తూ వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# రెండేళ్ళ కూటమి ప్రభుత్వ ప్రస్థానం విజయోత్సం సభను విజయవంతం చేయండి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తి అయిన సంధర్బంగా విజయోత్సావాలను నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో 15.06.2026న సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు నగరంలోని బైరెడ్డి ఫంక్షన్ హాల్, బాలజి నగర్, సంతోష్ నగర్ దగ్గర నిర్వహించబడుతుంది. ఇందు నిమిత్తమై ఈ రోజు తెలుగుదేశంపార్టీ, జనసేన, బిజేపి పార్టీల నాయకులు ఫంక్షన్ హాల్ ను పరిశీలించి రావడం జరిగింది.కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సురేష్, బిజేపి జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ సమావేశమై చర్చించడం జరిగింది. అనంతరం వారు పత్రికల వారితో మాట్లాడుతూ ఈ విజయోత్సవ కార్యక్రమమునకు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు , జిల్లా మంత్రివర్యులు టి.జి.భరత్ గుప్తా , జోన్ 5 టిడిపి ఇంచార్జి శ్రీనివాస రెడ్డి , కర్నూలు జిల్లా కలెక్టర్ డా..ఎ.సిరి , కూటమి పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, చైర్మన్లు హాజరు కానున్నారు.ఈ సభకు కూటమి పార్టీలకు చెందిన రాష్ట్ర/జిల్లా/ మండలం/ గ్రామం/ వార్డు/బూత్ స్థాయి నాయకులు అత్యధికంగా పాల్గొని విజయోత్సవ సభను విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.



# కాలువల్లో చెత్త వేస్తే.. రహదారులు జలమయం





**వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం**

**డ్రైనేజీ కాలువలు నిండి దోమల ఉత్పత్తికి ఆవాసం**

**వ్యర్థాలను వాగులో వేసిన ఫంక్షన్ హాల్‌కు జరిమానా**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు నగర ప్రజలు డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు, గృహ వ్యర్థాలు వంటి చెత్తను వేయడం వల్ల వర్షపు నీటి పారుదల వ్యవస్థ దెబ్బతింటోందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. డ్రైనేజీ కాలువలకు వ్యర్థాలు అడ్డుపడి అవి మూసుకుపోవడంతో వర్షం కురిసిన సమయంలో నీరు సక్రమంగా ప్రవహించక రహదారులపైకి చేరి జలమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగడంతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. శనివారం ఉదయం కురిసిన వర్షంలో సుమారు నాలుగున్నర గంటల పాటు కమిషనర్ స్వయంగా నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలను పరిశీలిస్తూ వ్యర్థాల తొలగింపు పనులను పర్యవేక్షించారు. ఓల్డ్ కల్లూరు వక్కెర వాగు పక్కన డైమండ్ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు వ్యర్థాలను వాగులో వేస్తుండటాన్ని గమనించిన కమిషనర్, ఫంక్షన్ హాల్‌కు రూ.10,000 జరిమానా విధించాలని ఆదేశించారు. అలాగే ఆ ఫంక్షన్ హాల్‌ను బల్క్ వేస్ట్ జనరేటర్ జాబితాలో చేర్చి నిబంధనల ప్రకారం వ్యర్థాల నిర్వహణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆనంద్ టాకీస్ సమీపంలో ఇరువైపులా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి రహదారులపై నీరు నిలిచిపోయిన పరిస్థితిని పరిశీలించారు. దీంతో కమిషనర్ స్వయంగా సిబ్బందికి దిశానిర్దేశం చేస్తూ వ్యర్థాలను పూర్తిగా తొలగించే వరకు అక్కడే ఉండి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డ్రైనేజీ కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల కేవలం వర్షపు నీటి పారుదలకు మాత్రమే అంతరాయం కలగడం కాదని, నిల్వ నీరు దోమల ఉత్పత్తికి అనుకూల వాతావరణంగా మారి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల వ్యాప్తికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నిల్వ నీరు, మూసుకుపోయిన కాలువలు దోమల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయన్నారు. అంతేకాకుండా ప్రధాన కాలువల వద్ద నీటి ప్రవాహం నిలిచిపోవడం వల్ల రహదారులు జలమయమై వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. అలాగే కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల దుర్వాసనలు వెదజల్లడంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యం పెరుగుతాయని, భారీ వర్షాల సమయంలో నీరు ఇళ్లలోకి చేరి ప్రజల ఆస్తులకు నష్టం కలిగించే పరిస్థితులు సైతం ఏర్పడవచ్చని తెలిపారు. కాబట్టి ప్రజలు

ఈ విషయాన్ని గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి పౌరుడు తమ ఇంట్లో ఉత్పత్తి అయ్యే ప్లాస్టిక్ వ్యర్థాలు, గృహ చెత్తను డ్రైనేజీ కాలువలు, వాగులు, ఖాళీ స్థలాల్లో వేయకుండా నగరపాలక సంస్థ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందజేయాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కాలువలు, వాగులు, ప్రజా ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, అనిల్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జి.జి.హెచ్‌లో నర్సింగ్ సిబ్బందికి బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన





**నిబంధనలు పాటిస్తేనే సంక్రమణ వ్యాధులకు అడ్డుకట్ట: సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు**

**ఏ రంగు డబ్బాలో ఏ వ్యర్థాలు వేయాలో వివరించిన అధికారులు**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో** స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్టాఫ్ నర్సులకు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన ఈ శిక్షణలో బయోమెడికల్ వ్యర్థాల వర్గీకరణ, వాటిని సక్రమంగా పారబోసే విధానాలపై అధికారులు సిబ్బందికి క్షుణ్ణంగా వివరించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బయోమెడికల్ వ్యర్థాల సక్రమ నిర్వహణ ద్వారా సంక్రమణ వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. విధులు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని, ఆసుపత్రి పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

**వ్యర్థాల వర్గీకరణ రంగుల డబ్బాల ప్రాధాన్యత:** ఆసుపత్రిలో సేకరించే బయోమెడికల్ వ్యర్థాలను ఐసీఎన్ విభాగం నిబంధనల ప్రకారం క్రింది విధంగా వర్గీకరించి పారవేయాలని అధికారులు నర్సింగ్ సిబ్బందికి సూచించారు: పసుపు రంగు డబ్బా: మానవ శరీర అవశేషాలు, రక్తంతో కలుషితమైన వ్యర్థాలు. ఎరుపు రంగు డబ్బా: ప్లాస్టిక్ బయోమెడికల్ వ్యర్థాలు (గ్లూకోజ్ బాటిళ్లు, సిరంజీలు మొదలైనవి). తెలుపు రంగు డబ్బా (షార్ప్స్ కంటైనర్): సూదులు, బ్లేడ్లు మరియు ఇతర పదునైన వస్తువులు. (దీనిలో ఎల్లప్పుడూ ఒక శాతం హైపోక్లోరైట్ ద్రావణం తప్పనిసరిగా ఉండాలి). నీలం రంగు డబ్బా: గాజు వ్యర్థాలు మరియు విరిగిపోయిన మందుల సీసాలు.

**చేతులు శుభ్రం చేసుకునే వరకు అప్రమత్తత అవసరం:**

ఇదివరకే శానిటేషన్ సిబ్బందికి ఈ ప్రక్రియపై అవగాహన కల్పించామని, తాజాగా వార్డుల్లో నిరంతరం అందుబాటులో ఉండే స్టాఫ్ నర్సులకు ఈ ప్రత్యేక శిక్షణ అందించినట్లు అధికారులు తెలిపారు. విధులు నిర్వహించే సమయంలో ముఖం, ముక్కు, కళ్లను చేతులతో తాకరాదని.. చేతులను యాంటీసెప్టిక్ సబ్బుతో శుభ్రంగా కడుక్కునే వరకు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీ.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ పి. పద్మజ, డిప్యూటీ సీ.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ వి. పద్మజ, అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ ఎం.వి. కిరణ్ కుమార్, గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి గౌరి, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ టి. సంపత్ మరియు ఆసుపత్రి స్టాఫ్ నర్సులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం: 'కౌన్సిల్ ఆఫ్ సివిల్ రైట్స్ అండ్ విజిలెన్స్' ప్రతిజ్ఞ

**ఆసుపత్రుల దోపిడీ, అవినీతి, విద్యాసంస్థల అక్రమాలపై సమరభేరి**

**సామాన్యుడికి చట్టపరమైన అండగా నిలుస్తాం.. సంస్థ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం.**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో** సమాజంలో సామాన్యులపై జరుగుతున్న అన్యాయాలు, అవినీతి, వివిధ రంగాల్లో సాగుతున్న దోపిడీపై రాజీలేని పోరాటం చేయనున్నట్లు 'కౌన్సిల్ ఆఫ్ సివిల్ రైట్స్ అండ్ విజిలెన్స్' సంస్థ స్పష్టం చేసింది. కర్నూలు నగరంలోని బుధవారపేటలో గల సంస్థ కార్యాలయంలో ముఖ్య కార్యవర్గ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పలు కీలక అంశాలపై సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో రోగులపై జరుగుతున్న దోపిడీ, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, లంచగొండితనం మరియు పనుల జాప్యంపై తాము గళమెత్తుతామని హెచ్చరించారు. అలాగే, నిబంధనలకు విరుద్ధంగా పాడుబడిన భవనాల్లో తరగతులు నిర్వహిస్తూ, అక్రమ రుసుములు వసూలు చేస్తున్న విద్యాసంస్థల తీరును ఎండగడతామన్నారు.

**బాధితుల పక్షాన చట్టపరమైన పోరాటం:** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, పౌర హక్కుల కాలరాయడం, కుల అసమానతలు, రైతు మరియు భూ సమస్యలతో పాటు ఆలయాలలో పూజాదికాల పేరిట భక్తులను అడ్డగోలుగా దోపిడీ చేయడం వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో పోరాడతామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. సామాన్యులకు ఎక్కడ అన్యాయం జరిగినా తమ సంస్థ వారికి చట్టపరంగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

**భవిష్యత్ కార్యాచరణ:** రాబోయే రోజుల్లో నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పౌర, మానవ హక్కులపై అవగాహన సదస్సుల ద్వారా చైతన్యం పెంపొందిస్తామని నాయకులు పేర్కొన్నారు. సంస్థను మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

**హాజరైన ప్రముఖులు:** ఈ సమావేశంలో కౌన్సిల్ ఆఫ్ సివిల్ రైట్స్ అండ్ విజిలెన్స్ సంస్థ ముఖ్య నాయకులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. హాజరైన వారిలో:

దండు విద్యాసాగర్ (సంస్థ అధ్యక్షుడు)
వై. కిషోర్ కుమార్ రెడ్డి (కార్యదర్శి)
ఎస్.ఎమ్.డి. ఇస్మాయిల్ (సంయుక్త కార్యదర్శి)
సురేష్ కుమార్ (ఉపాధ్యక్షుడు)
గొందిపల్ల మాలతి (కార్యవర్గ సభ్యురాలు మరియు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు)
బండి మోహన్ బాబు (కార్యవర్గ సభ్యుడు)
శ్రీకాంత్ శర్మ (జిల్లా ఆధ్యాత్మిక ప్రత్యేక కార్యకర్త)



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..!

**మంత్రి పార్థసారథికి వినతిపత్రం అందజేసిన ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ సభ్యులు**



**ప్రొద్దుటూరు, బ్యూరో చీప్ జూన్ 13 నంది పత్రిక:** ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. శనివారం ప్రొద్దుటూరు పర్యటనకు విచ్చేసిన మంత్రికి ఆర్&బి అతిథి గృహంలో.. జర్నలిస్టులు వారి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్టులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి, జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'

**ఉదయం 9:30 గంటల నుండి వినతుల స్వీకరణ**

**కలెక్టరేట్‌తో పాటు అన్ని మండల, మునిసిపల్ ఆఫీసుల్లో నిర్వహణ**

**అర్జీల స్థితిని 1100 నంబర్ ద్వారా తెలుసుకోవచ్చు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.**



**నంది పత్రిక కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లావ్యాప్తంగా ఈ నెల 15వ తేదీ (సోమవారం) ఉదయం 9:30 గంటల నుండి 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయంలో గల సునయన ఆడిటోరియంలో ప్రజల నుండి అర్జీలను, వినతులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వినతులు సమర్పించేలా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు (వీ=ా ఆఫీసులు), రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు (=ఖా ఆఫీసులు), మరియు మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ఆయా అధికారులు ఈ 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

**1100 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు:** అర్జీదారులు తాము సమర్పించిన దరఖాస్తులు ఏ దశలో ఉన్నాయి? వాటి పరిష్కారం ఎంతవరకు వచ్చింది? అనే సమాచారాన్ని తెలుసుకోవడం కోసం ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాన్ని కల్పించిందని కలెక్టర్ తెలిపారు. దీనికోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి వివరాలు కనుక్కోవచ్చని విజ్ఞప్తి చేశారు.

**ఆన్‌లైన్‌లోనూ అర్జీల నమోదు:** ప్రజా సమస్యలపై అర్జీదారులు నేరుగా వీవవఎశీఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం) వెబ్‌సైట్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆ ప్రకటనలో వివరించారు.

## కర్నూలు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.వి. రాఘవేంద్ర



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు సబ్‌డివిజన్ డీఎస్పీగా కె.వి. రాఘవేంద్ర శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు కర్నూలు డీఎస్పీగా విధులు నిర్వహించిన జె. బాబు ప్రసాద్ అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది, ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో కె.వి. రాఘవేంద్ర నియమితులయ్యారు. కె.వి. రాఘవేంద్ర గారి స్వస్థలం నెల్లూరు జిల్లా. నవంబర్ 1996లో ఎస్సైగా పోలీసు శాఖలో చేరారు. అనంతరం జూలై 2010లో సీఐగా పదోన్నతి పొందారు.

**మే 1, 2026న డీఎస్పీగా పదోన్నతి పొందారు.** ఎస్సైగా, సీఐగా ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో ఎక్కువ కాలం సేవలందించారు. డీఎస్పీ స్థాయి అధికారిగా తొలిసారిగా కర్నూలు జిల్లాకు రావడం ఆనందంగా ఉందని కర్నూల్ డిఎస్పి తెలిపారు. కర్నూలు సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర తెలిపారు.

# ఓటరు జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి





## నంద్యాలలో ఘనంగా ఎస్ఐఆర్ అవగాహన సదస్సు

### నంద్యాల టీడీపీ కార్యాలయంలో ఓటరు నమోదు పై అవగాహన

### క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని పార్టీ శ్రేణులకు మంత్రి ఫరూక్ పిలుపు

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 13 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అర్హులైన ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు నమోదు అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన అంశమని, పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి ఓటరు నమోదు, ధృవీకరణ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు.టీడీపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు తమ నియోజకవర్గ పరిధిలో అర్హులైన ఓటర్ల వివరాలను సరిచూసుకోవడంలో చొరవ చూపాలని, ఎటువంటి తప్పులు లేకుండా జాబితా రూపొందేలా అధికారులు, ప్రజల మధ్య సమన్వయం చేయాలనీ తెలిపారు . మీటింగ్ అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి మంత్రి ఫరూక్ భోజనం చేశారు ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, జిల్లెల శ్రీరాములు, చాబోలు ఇలియాజ్ , మునగాల విశ్వనాథ్ రెడ్డి , కండే శ్యామ్ సుందర్ లాల్, మిద్దె ఉసేని, గోవిందు నాయుడు, శ్రీదేవి, నాగార్జున మరియు నంద్యాల నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ఆరిపోయే దీపం వైసిపి పార్టీ--టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూలు ప్రతినిధి నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయోత్సవంలో భాగంగా శనివారం కర్నూలు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరకంచి రవి ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరము బానసంచా కాల్చి భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపు కొని కేక్ ఒకరికొకరు పంచుకోవడం జరిగింది.అనంతరము పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, హజ్ కమిటీ డైరెక్టార్ మన్సూర్ అలి ఖాన్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. జగన్ వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రంలో ఎంతోమంది ఇబ్బందులకు గురి కావడమే కాకుండా జగన్ కక్షసావధింపు రాజకీయాలకు బలి కావడం జరిగింది. వారి పాలనలో ఇటు అరాచకాలు హత్యలు మహిళలపై అత్యాచారాలు పరిపాటిగా మార్చారని,, సామాన్య ప్రజలు రాష్ట్రంలో బ్రతకడానికి వీలు లేని పరిస్థితి కల్పించారు అందుకే గత 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి బిజెపి జనసేన కూటమికి పట్టము కట్టి ప్రజలు తమ కక్ష తీర్చుకున్నారు జగన్కు బుద్ధి చెప్పి ఇంటికి సాధనంపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలైన డిఎస్సి ఫైల్ పైన మొట్టమొదటి సంతకం పెట్టి ఎంతోమంది నిరుద్యోగుల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులు పోస్టులను అందించారు అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశారు ఇచ్చిన మాట ప్రకారము 3000 రూపాయల నుండి 4000 రూపాయలకు సామాజిక పెన్షన్లను పెంచి మాట నిలుపుకున్నారు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించార్. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని కల్పించారు రైతన్నలకు అన్నదాత కింద వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేశారు వారి తల్లి ఖాతాలో 13 వేల రూపాయలు వేయించి విద్యా అభివృద్ధికి కృషి చేశారు రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమల స్థాపన కోసం చంద్రబాబు నాయుడు లోకేష్ అహర్నిశలు కృషి చేసి పరిశ్రమ సాధనకు పాటుపడటమే కాక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో వారు ముందు ఉన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి ప్రజలలో కూటమి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక మతిస్థిమితం కోల్పోయి పిచ్చి పిచ్చి ప్రవర్తనలతో వారి పార్టీ సహచరులకు నిరసనలు చేయమంటూ హుకుం జారీ చేస్తున్నారు వీలు లేక గతిమాలి వారి మాటలను కిందిస్థాయి వైసీపీ నాయకులు పాటిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు తప్ప ప్రజలలో వారిపై ఉన్న ద్వేషం చూసి బయటకు రాలేని పరిస్థితికి చేరుకుంటున్నారు గొడ్డలి పార్టీ నాయకులు వారి సంస్కృతిని నిన్న నిరసనలతో మరోసారి చాటుకున్నారని మంత్రాలయం నియోజకవర్గం లో జరిగిన సంఘటనలు ఎందుకు నిదర్శనమని వివరించారు రానున్న రోజులలో వైసిపి వారు ఇలాంటి దశర్యాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు ఇకముందు వైసీపీ నాయకులు ఇలాంటి కాలయాపన కార్యక్రమాలకు స్వస్తిపలికి ఏమైనా మంచి చేయాలనుకున్న ఎడల ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని లేని పక్షంలో ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలను తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో కొంకటి లక్ష్మినారాయణ, పోతురాజు రవికుమార్, గోపినాథ్ యాదవ్, సోమిశెట్టి నవీన్, నంది మధు, అక్షయ కుమారి, సత్రం రామక్రిష్ణుడు, చంద్రకాంత్, రాజు యాదవ్, గున్నా మార్క్, రామంజనేయులు, గోల్కొండ హమీద్, మాలిని, నాగేశ్వరరావు మొదలగు వారితో పాటు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# నంద్యాలలో ఘనంగా కూటమి పాలన రెండేళ్ల విజయోత్సవ వేడుకలు





### కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన... అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా విజయోత్సవ వేడుకలు

### వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 13 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా 'విజయోత్సవ సభ'ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలను వివరించారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ఈ వేడుకల్లో భాగంగా మంత్రి ఫరూక్ కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులతో కలిసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి బూత్ లెవల్ ఏజెంట్లు సహకరించాలి






### నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి( ఈ ఆర్ ఓ) శారదా దేవి.

**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 13 నంది పత్రిక** 167-తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలోని బూత్ లెవల్ ఏజెంట్లందరూ పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలని నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి (ఈ ఆర్ ఓ) శారదా దేవి గారు కోరారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026'లో భాగంగా, గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లతో శనివారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో అవగాహన సదస్సు (ఓరియంటేషన్ వర్క్‌షాప్) నిర్వహించారు.

ఈ సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) అంటే ఏమిటి, దాని ఆవశ్యకత, ఉద్దేశం మరియు అందులోని వివిధ ప్రక్రియలను క్షుణ్ణంగా వివరించారు. అలాగే, ప్రస్తుతం జరుగుతున్న ఎలక్టార్ మ్యాపింగ్, ఎస్.ఐ.ఆర్ (సర్) షెడ్యూల్, ఎన్యూమరేషన్ (గణన) దశతో పాటు, ఈ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్ల కీలక పాత్ర గురించి అవగాహన కల్పించారు. వంద శాతం పారదర్శకమైన, స్వచ్ఛమైన తుది ఓటర్ల జాబితా తయారీకి ఏజెంట్లందరూ తమ వంతు సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అన్నీ రాజకీయ పార్టీలు తమకు సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్ల యొక్క నియామకమును నిర్దేశించిన ఫార్మాట్ నందు ఆఫీసుకు రెండు రోజులలో సమర్పించాలని కోరడమైనది. ఎనుమేరేషన్ ఫారం నందు ప్రస్తుత ఓటరు యొక్క లేటెస్ట్ పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటో సేకరించ బి ఎల్ ఓ లకు అందజేయాలని కోరారు. అనంతరం బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై వ్యక్తం చేసిన పలు సందేహాలు, అనుమానాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో సహాయ ఓటర్ల నమోదు అధికారుల( ఏ ఈ ఆర్ వో) అమరయ్య, వి.సురేష్ బాబు, ఎన్నికల ఉప తహశీల్దార్ సుధాకర్ నాయక్ మరియు అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# బ్రెయిన్ ఫాగ్... అందరినీ వేధిస్తున్న కొత్త సమస్య!

ఒకప్పుడు పెద్ద వయసు వారిలో కనిపించే మతిమరుపు, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు ఇప్పుడు అన్ని వయసుల వారినీ వేధిస్తున్నాయి. చిన్న విషయాలను మర్చిపోవడం, దేనిపైనా దృష్టి పెట్టలేకపోవడం, మానసికంగా అలసిపోయినట్లు అనిపించడం వంటి లక్షణాలతో చాలామంది ఇబ్బంది పడుతున్నారు. వైద్య పరిభాషలో దీన్ని నిర్దిష్టమైన వ్యాధిగా చెప్పనప్పటికీ, ఈ లక్షణాలన్నింటినీ కలిపి 'బ్రెయిన్ ఫాగ్' (దీతీఖఱఅ ఖీశీస్త్ర) అని పిలుస్తున్నారు. ఆధునిక జీవనశైలి ఒత్తిళ్ల కారణంగా ఈ సమస్య ఇప్పుడు యువత, ఉద్యోగులు, విద్యార్థులలో కూడా సర్వసాధారణంగా మారుతోందని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బ్రెయిన్ ఫాగ్ అనేది రోజువారీ జీవితంలో స్పష్టంగా కనిపిస్తుంది. గదిలోకి ఎందుకు వెళ్లామో ఒక్కసారిగా మర్చిపోవడం, పుస్తకంలోని ఒకే పేరాను పదే పదే చదివినా అర్థం కాకపోవడం, సాధారణ పనుల సమయంలో కూడా దృష్టిని కేంద్రీకరించలేకపోవడం వంటివి దీని ప్రధాన లక్షణాలు.

# డాక్టర్ కాదు..! ఆయనొక యాక్టర్.!



**జూన్ 13 ఉదయగిరి నంది పత్రిక** : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం చాకలికొండ పశువైద్యుడు కొమ్మి. కోటేశ్వరరావు యొక్క లీలలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తువుంటే విస్తుపోవడం ప్రజల వంతు అవుతుండటం విశేషం .. పైకి నిజాయితీ గల అధికారిగా,క్రమ శిక్షణకు మారు పేరుగా నటిస్తూ క్రింది స్థాయి సిబ్బంది పై వేదింపులు, కుటుంబ సభ్యుల మెడికల్ షాప్ లో నెలవారి టార్గెట్ అన్నది పాఠకులకు విదితమే.. మరో కోణం డా. కొమ్మి కోటేశ్వరరావు ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న తమిడపాడు పశు వైద్యశాల దాదాపు 4 నెలల పాటు మూసి వేసి ప్రజలకు న్యాయ బద్ధంగా అందాల్సిన వైద్య సదుపాయాలు అందుబాటులోకి లేకుండా చేయడం, సదరు పశు వైద్యశాలలో మందులు ఎక్స్పైర్ అయ్యేట్టు చేసి తద్వారా తన మెడికల్ షాప్ అభివృద్ధి చేసుకొనే ప్రయత్నం చేయడం, ప్రజలు అడిగిన స్పందించక పోవడం ,కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తరువాత జే డి నెల్లూరు ,కావలి డి డి ఆదేశాలు బెఖాతరు చేయడం ఇలా పలు ఫిర్యాదులపై పశు వైద్యుడి పై కలెక్టర్ విచారణ చేయమని జే డి రమేష్ నాయక్ ను ఆదేశించడం,విచారణ అధికారిగా డా.సోమయ్య వింజమూరు వచ్చి క్రింది స్థాయి సిబ్బంది, మరియు తన ధన దాహానికి బలైన రైతుల స్టేట్ మెంట్ నమోదు చేసుకొని సదరు నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించగా తదుపరి చర్యల నిమిత్తం డైరెక్టర్ పశు సంవర్ధక శాఖ వారికి పంపడం జరిగినట్టు సమాచారం .. సదరు నివేదిక ప్రకారం డా.కొమ్మి కోటేశ్వరరావు పై చర్యలు ఎక్కడ తీసుకుంటారని మండలం లో పశువుల పై లోన్లు , దాన ,ప్రభుత్వ రాయితీలు ఇప్పిశీచే ఏర్పాట్లు చేస్తాను అని కాలి పేపర్లపై రైతుల నుంచి సంతకాలు సేకరించడం కొసమెరుపు ..

# “మా పొట్ట కొట్టొద్దు బాబూ...“

## యజమాని కొడుకు కాళ్లు పట్టుకుని రోదించిన వృద్ధ తల్లులు! నంద్యాల ప్రభుత్వాసుపత్రి వద్ద ఎనిమిదో రోజుకు చేరిన శానిటేషన్ కార్మికుల దీక్షలు

నంద్యాల సిటీ బ్యూరో జూన్ 13 ( నంది పత్రిక ) కరోనా కష్టకాలంలో ప్రాణాలను పణంగా పెట్టి, గత 20 ఏళ్లుగా నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సేవలందించిన వృద్ధ తల్లులకు ఇవాళ కన్నీళ్లే మిగిలాయి. కేవలం 50 ఏళ్లు నిండాయనే సాకుతో, ముందస్తు సమాచారం లేకుండా 'పద్మావతి మెడికల్ ఏజెన్సీ' 13 మంది శానిటేషన్ కార్మికులను అన్యాయంగా విధుల్లోంచి తొలగించింది. తమను తిరిగి పనిలోకి తీసుకోవాలంటూ ఆ తల్లులు చేస్తున్న న్యాయపోరాటం శనివారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ దీక్షా శిబిరం వద్ద శనివారం అత్యంత హృదయవిదారక దృశ్యం చోటుచేసుకుంది. పద్మావతి మెడికల్ ఏజెన్సీ అధినేత భాస్కర్ నాయుడు కుమారుడు కారులో అటుగా వెళ్తుండడం గమనించిన వృద్ధ మహిళా కార్మికులు పరుగు పరుగున ఆయన వద్దకు వెళ్లారు. వణుకుతున్న చేతులతో, కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఆయన కాళ్లు పట్టుకున్నారు. “మా వయసు చూసి కాదయ్యా... మా ఆకలి చూసి పని ఇవ్వండి... మా పిల్లల పొట్ట కొట్టొద్దు బాబూ“ అంటూ రోదించారు. కానీ, కన్నతల్లి లాంటి వయసున్న ఆ శ్రమజీవుల కన్నీళ్లకు కరగని సదరు నిర్వాహకుని కుమారుడు, కనీసం వారిని పలకరించకుండానే హుటాహుటిన కారు ఎక్కి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. ఏజెన్సీ నిర్వాహకుల రాతి గుండెతనాన్ని చూసి స్థానికులు సైతం ముక్కున వేలేసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు మాట్లాడుతూ, రాయలసీమ జోన్-3 లో పద్మావతి మెడికల్ ఏజెన్సీ కార్మికుల పట్ల అత్యంత నిరంకుశంగా, అనాగరికంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఏజెన్సీ అక్రమాలపై 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' లో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. తొలగించిన 13 మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, వారికి రావలసిన 6 నెలల బకాయి జీతాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు ఏఐటీయూసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు సుశీలమ్మ, తులశమ్మ, రాజమ్మ, సులోచన, సునీత, వెంకటేశ్వరమ్మ, నాగేశ్వరమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.



## నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం:

### అధ్యక్షులు: సందీప్ కుమార్. కార్యదర్శి: మేడా చంద్రశేఖర్. కోశాధికారి: సురేష్.





నంద్యాల సిటీ బ్యూరో జూన్ 13 ( నంది పత్రిక ) నంద్యాల లయన్స్ క్లబ్ 2026 -27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నంద్యాల లయన్స్ క్లబ్ ఎన్నికల కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ సమాఖ్య మాజీ చైర్మన్ ఏ.వి.ఆర్.ప్రసాద్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ రవి కృష్ణ,సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, డాక్టర్ సహదేవుడు, ఆడిటర్ గోపాలకృష్ణమూర్తి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా ముదియనూర్ సందీప్ కుమార్,కార్యదర్శిగా మేడా చంద్రశేఖర్,కోశాధికారిగా సురేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఉపాధ్యక్షులుగా పోసిన సుబ్బారావు,కూర ప్రసాద్,ఇమ్మడి వెంకట రామకృష్ణుడు ఎంపికయ్యారు. మిగతా కార్యవర్గాన్ని నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ సభ్యులు మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 1970 సంవత్సరంలో ప్రారంభించబడిందని, గత 56 సంవత్సరాలుగా నంద్యాల లయన్స్ క్లబ్ ప్రజలకు అనేక రకాల సేవా కార్యక్రమాల్ని నిరంతరంగా కొనసాగిస్తూ వస్తున్నదని అన్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన సందీప్, చంద్రశేఖర్, కోశాధికారి సురేష్ మాట్లాడుతూ రానున్న సంవత్సర కాలంలో లయన్స్ క్లబ్ తరఫున సామాజిక సేవా కార్యక్రమాలు,దివ్యాంగులకు, వృద్ధులకు సహాయ కార్యక్రమాలు,పర్యావరణ,విద్య ,సాంస్కృతిక ,క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

## అఖిలభారత రజక సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మొగ్గ అనిల్ కుమార్ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.



సిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో అఖిలభారత రజక సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనిల్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా కోటపాడు గ్రామంలో అఖిల భారత రజక సంఘం ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు లింగమ్మ రజక ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మొగ్గ అనిల్ కుమార్ గారి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిలభారత రజక సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు రజకుల కోసం పోరాటాలు చేస్తూ ఇరు రాష్ట్రాల్లో మంచి పేరు సంపాదించుకున్నటువంటి వ్యక్తి అని రజకుల సమస్యలను తెలుసుకొని అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించే విధంగా అన్నింటిలో ముందుంటే వ్యక్తి అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. శనివారం నాడు ఆయన పుట్టినరోజు సందర్భంగా కోటపాడు గ్రామంలో కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బాలయ్య, లక్ష్మీనారాయణ, ఈశ్వరయ్య, గుర్రప్ప, బాలరాజు, గురువయ్య,శివ, బాలకృష్ణ తదితర రజక సోదరులు పాల్గొన్నారు..

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ

కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక మంత్రాలయం నియోజకవర్గంలోని మాధవరం గ్రామంలో నిన్న చోటుచేసుకున్న వైసీపీ కవ్వింపు చర్యలు ప్రజాస్వామ్యానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ హెచ్చరించారు.ఈ నేపథ్యంలో గుడిసె ఆది కృష్ణమ్మ మాధవరం గ్రామానికి చేరుకుని నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి తో పాటు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై జరిగిన సంఘటనలపై వివరాలు తెలుసుకున్నారు.కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆవేశాలకు లోనుకాకుండా సంయమనం పాటించాలని, పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే ముందుకు సాగాలని ఆమె సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించే వారిపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల భద్రతకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను పార్టీ సమర్థవంతంగా ఎదుర్కొంటుందని గుడిసె ఆది కృష్ణమ్మ స్పష్టం చేశారు. మాధవరం గ్రామంలో నెలకొన్న పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, పార్టీ శ్రేణులకు ధైర్యం చెప్పి వారికి పూర్తి మద్దతు ప్రకటించారు.



## ఉపాధి కూలీ కుటుంబానికి తోటి శ్రామికుల అండ:

### 25 వేల ఆర్థిక సాయం అందజేత



నంది పత్రిక -ప్యాపిలి అపదలో ఉన్న తోటి కూలీ కుటుంబానికి మేమున్నామంటూ ఉపాధి శ్రామికులు, స్థానిక నాయకులు తమ ఉదారతను చాటుకున్నారు. గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉపాధి కూలీ కళాయి రమిజా కుటుంబానికి శనివారం రూ.25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.పోతు దొడ్డి గ్రామానికి చెందిన కళాయి రమిజా అనే మహిళ ప్రతిరోజూ తోటి శ్రామికులతో కలిసి ఉపాధి హామీ పనులకు వెళ్లేది. ఆ పని ద్వారా వచ్చే డబ్బులతోనే ఆమె తన కుటుంబాన్ని పోషించుకునేది. అయితే, గత నెలలో జరిగిన ఒక బైక్ ప్రమాదంలో రమిజా అక్కడికక్కడే మరణించింది. అదే ప్రమాదంలో ఆమె కుమారుడైన కళాయి ఖలీల్‌కు కాలు విరిగింది.కుటుంబాన్ని పోషించే తల్లి అర్ధంతరంగా మరణించడం, చేతికి వచ్చిన కొడుకు కాలు విరిగి మంచాన పడటంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ఈ విషయం తెలుసుకున్న తోటి ఉపాధి శ్రామికులు, ఫీల్డ్ అసిస్టెంట్ రవి చొరవ తీసుకుని తాము రెక్కాడితే గానీ డొక్కాడ లేని స్థితిలో ఉన్నప్పటికీ, తోటి కూలీ కుటుంబం కోసం ఉపాధి శ్రామికులంతా కలిసి విరాళాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జిట్టా కదిరప్ప, నారాయణ, పుల్లారెడ్డి కలిసి సేకరించిన 25,000 నగదును శనివారం రమిజా కుటుంబ సభ్యులైన మిడుతూరు కుళ్లాయప్ప, కళాయి భావమ్మలకు అందజేశారు. తల్లిని కోల్పోయి, గాయాలతో బాధపడుతున్న ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తోటి శ్రామికులు భరోసా ఇచ్చారు. కష్టాల్లో ఉన్న కూలీ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఉపాధి శ్రామికులు, నాయకులు ముందుకు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వెన్నుపోటైనా, గొడ్డలిపోటైనా, పన్నుపోటైనా జగన్ పేటెంట్

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకెపోగు ప్రభాకర్

కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలపాలనపై నిన్నటి రోజున వై.సి.పి. వారు నిరసన కార్యక్రమాలను నిర్వహించ డం హాస్యాస్పదంగా ఉందనీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకెపోగు ప్రభాకర్ ఎద్దేవా చేశారు. ఈ విషయమై వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ వెన్నుపోటైనా, గోడ్డలిపోటై, పన్ను పోటైనా వైసి.పి. అదినేత జగన్ పేటెంట్ అని అలాంటి వారు నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారనీ, జగన్ 5 సంవత్సరాల పాలనలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు బర్తిచేస్తాననీ, యువతకు వెన్నుపోటు పొడి చావు, మహిళలకు వెన్నుపోటు పోడిచావు,రైతులు వ్యవసాయానికి ఉపయోగించుకునే విద్యుత్మోటార్లకు మీటర్లు పెట్టించి వారికి వెన్నుపోటు పోడిచావు, ఎన్నోరకాల పన్నులు పెంచి ప్రజలకు వెన్నుపోటు పొడిచావు, చివరకు చెత్తపై పన్ను విధించిన చెత్తముఖ్యమంత్రి జగన్ అధికారంలో ఉండగా రాష్ట్రంలో చేయని అరాచకమంటూ లేదనీ, మద్యం, మైనింగ్, ఇసుక, గంజాయి, వంటి మాఫీయాలను. పెంచిపోషించిన జగన్ తగ్లక్ పాలను మరిపించారనీ, వీటికితోడు రాష్ట్రంలో వై.సి.పి. పాలనలో ఖజానాను ఖాలీచేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చావు. అందువల్లనే రాష్ట్ర ప్రజలు విసిగివేసారిపోరియి గత 2024 ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి కనీసం ప్రతిపక్షస్థానం కూడా ఇవ్వకుండా ఇంటికి పరిమితం చేశారనీ ఐనా జగన్మోహన్రెడ్డి కి వారి పార్టీ నాయకులకు ఇంకా బుద్ధిరాలేదనీ దుయ్యబట్టారు.రాష్ట్రాన్ని జగన్ అప్పులవూబిలోకి నెట్టి వేయడమేకాక రాష్ట్రంలో వై.సి.పి. వారి అరాచకాల కారణంగా ఎన్నో పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలివెళ్లేలా చేశారనీ, అయితే 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడమేకాక ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం రెండు సమాన దృష్టితో ముందుకు తీసుకొని వెల్తున్నారనీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవనణ్ కళ్యాణ్ , విధ్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రధాని మోడి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథం వైపు నడిపిస్తున్నారనీ, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి రాష్ట్రప్రజలు తమ మద్దతు తెలుపుతున్నందున అది జీర్ణించుకొలేని వై.సి.పి. అధ్యక్షులు జగన్ మతి స్థిమితం కోల్పోయి ప్రజల దృష్టిని మరల్చాలని ఇలాంటి పిచ్చి కార్యక్రమాలకు పిలుపునిస్తున్నారనీ ఒక వెన్నుపుటు, గొడ్డలిపోటు, పన్నుపోటు, అవినీతి చక్రవర్తి అయిన నీవు చేసే ఇలాంటి చౌకబారు కార్యక్రమాలను చూసి ప్రజలు మద్దతిస్తారనుకోవడం అవివేకమౌతుంది తప్ప మరొకటి కాదనీ అన్నారు.సొంత తల్లికి, చెల్లికి, అస్తికోసం వెన్నుపోటుపొడిచి వెళ్లగొట్టిన నీవు ప్రజలకు ఏమి న్యాయం చేస్తావనీ చర్చించుకుంటున్నారు. కనుక ఇకనైనా ఇలాంటి చౌకబారు కార్యక్రమాలకు స్వప్తిపలికి, రాష్ట్రాభివృద్ధి ఏమైనా సూచనలిస్తే మంచిదనీ సలహాఇస్తున్నాను.




## దివ్యాంగులు, వృద్ధులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా.

### ఈ నెల 15 వ తేదీన సుమారు రూ. 4 కోట్ల విలువగల, 3 వేల మందికి పైగా దివ్యాంగులు, వయో వృద్ధుల పరికరాలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేతుల మీదుగా పంపిణీ.

నంద్యాల సిటీ బ్యూరో జూన్ 13 ( నంది పత్రిక )నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న అర్హులైన దివ్యాంగులకు, వయో వృద్ధులకు తానున్నానన్న భరోసా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ఇస్తున్నారు. భారత ప్రభుత్వం ఏ డి ఐ పి పథకం క్రింద ఎ ఎల్ ఎం సి ఓ ద్వారా దివ్యాంగులకు సహాయ పరికరాలు, వయో వృద్ధులకు సీనియర్ సిటిజన్ల సంక్షేమశాఖ ఎ పి డి ఏ ఎస్ సి ఏ సి పథకం ద్వారా సహాయక పరికరాలు ఈ నెల 15 వ తేదీన సోమవారం ఉదయం 11 గంటలకు నంద్యాల టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేతుల మీదుగా పంపిణికి ఏర్పాట్లు చేశారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ వారు నిర్ధారించిన షెడ్యూల్ ప్రకారం, భారత ప్రభుత్వ ఏ.డి. ఐ .పి పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , సహకారంతో, అవసరమైన దివ్యాంగులకు వివిధ సహాయ పరికరాలు, ఉపకరణాలు ఉచితంగా అందించడానికి, గత ఏడాది 28-06-2025 నుండి 18-07-2025 వరకు నంద్యాల జిల్లాలోని 07 అసెంబ్లీ నియోజకవర్గాలలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అసెస్‌మెంట్ క్యాంపులు నిర్వహించారు. ఆ ప్రత్యేక శిభిరాల్లో అర్హులైన దివ్యాంగులు, వయో వృద్ధులను గుర్తించి వారికి అవసరమైన పరికరాలు సుమారు రూ. 4 కోట్ల విలువగల, 3 వేల మందికి పైగా లబ్ధిదారులకు అవసరమైన పరికరాలు ఇప్పటికే నంద్యాల గోదాములకు చేరుకున్నాయి. వాటిని ఈ నెల 15 వ తేదీ నంద్యాల టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబందించిన యంత్రాంగం ఏర్పాట్లు చేసి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నారు.



# కర్నూలు జిల్లా ను అభివృద్ధి చేయండి డాక్టర్ తిరుపాల్ రెడ్డి

కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక ఒకప్పటి రాష్ట్ర రాజధాని అయినా కర్నూలు జిల్లా అభివృద్ధికి నోచుకోవడం లేదని కర్నూలు కు చెందిన

డాక్టర్.తిరుపాల్ రెడ్డి అన్నారు. కర్నూలు లోని ఆదిత్య టెస్ట్ ట్యూబ్ సెంటర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్. తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు వైజాగ్, అమరావతి, తిరుపతి తరహాలో కర్నూలు ను అభివృద్ధి చేయాలని కోరారు. రాయలసీమ ముఖద్వారం అయినా కర్నూలు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫోర్త్ పిల్లర్ సిటిగా అభివృద్ధి చెయాలన్నారు. ఐటీ రంగాన్ని కర్నూలు లో అభివృద్ధి చేస్తే యువత హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు వెళ్లకుండా కర్నూలు లోనే ఉంటారన్నారు. ఎయిమ్స్ తరహా ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు అయినా కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయలేదని డాక్టర్. తిరుపాల్ రెడ్డి అన్నారు. కర్నూలు లో పేరుకే రాయలసీమ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని అభివృద్ధి మాత్రం చేయడం లేదన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రతి స్కూల్లో మైదానాలు ఉండే విధంగా చూడాలన్నారు. కర్నూలు సిటీ అని పేరుపెట్టారు కాని ఇక్కడి నుంచి రైల్వే మార్గాలు చాలా తక్కువగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూలు అభివృద్ధి కి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.



# స్వచ్ఛత వైపు సమిష్టి అడుగులు

### ఆపరేషన్ క్లీన్ స్వీప్‌తో ప్రతి వార్డులో పరిశుభ్రత ముద్ర జిల్లా కలెక్టర్ నగరపాలక ప్రత్యేక అధికారిని డాక్టర్ ఎ సిరి

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూల్ నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి అన్నారు.స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' నాలుగో వారపు కార్యక్రమాలను శనివారం నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఓల్డ్ కల్లూరు కురువ వీధిలో ప్రజా మరుగుదొడ్ల శుభ్రత, ముజఫర్ నగర్‌లో గార్బేజ్ పాయింట్‌ను నర్సరీగా అభివృద్ధి చేసిన ప్రాంతంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది కేవలం పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ, హానికర వ్యర్థాలను వేర్వేరుగా అందించడం, చెత్తను రహదారులపై వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అప్పగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా స్వచ్ఛ నగర నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన నగరాన్ని నిర్మించగలమన్నారు.గత నాలుగు వారాలుగా వివిధ అంశాలపై ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించి ప్రతి వార్డులో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ముద్ర వేయడం జరిగిందన్నారు. నగర పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన, చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. గత నాలుగు వారాలుగా ప్రతి శనివారం ప్రత్యేక థీమ్‌తో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రహదారులు, జంక్షన్లు, రెడ్-యెల్లో స్పాట్ల శుభ్రత, కాలువలు, డ్రైన్లు, వీధుల పరిశుభ్రత, వ్యర్థాల వర్గీకరణపై అవగాహన, మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రస్తుతం ప్రజా మరుగుదొడ్ల పరిశుభ్రత, చెత్త పేరుకుపోయిన ప్రాంతాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నగర శుభ్రత కోసం ప్రభుత్వం, నగరపాలక సంస్థ, పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించి సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, కుర్మయ్య, ఎంజల్ ప్రణీత తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల ఘన విజయం.. ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో నాలుగు సీట్లు సాధన




**వెలుగోడు, జూన్ 13 (నంది పత్రిక)**:వెలుగోడు ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల (ఏపీ మోడల్ స్కూల్) విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రతిష్టాత్మకమైన ఆర్జీయూకేటీ ఆంధ్రప్రదేశ్ ట్రిపుల్ ఐటీ ప్రవేశాల్లో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు సీట్లు సాధించి పాఠశాల కీర్తిని పెంచారు.ఎస్ ఎస్ సి 2025-26 ఫలితాల ఆధారంగా నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఎ. చరిత, ఎం.డి. ఫజ్లూర్ రహేమాన్, ఈ. దినేష్ కుమార్, బి. పాల్ విద్యార్థులు ఆర్జీయూకేటీ ట్రిపుల్‌ఐటిలో ప్రవేశం పొందారు. వీరిలో ఎ. చరిత నూజివీడు క్యాంపస్‌కు, ఎం.డి. ఫజ్లూర్ రహేమాన్ మరియు ఈ. దినేష్ కుమార్ ఒంగోలు క్యాంపస్‌కు, బి. పాల్ శ్రీకాకుళం క్యాంపస్‌కు ఎంపికయ్యారు. విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం, ఉపాధ్యాయుల బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిస్తే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయి.గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని ఈ విజయం నిరూపించిందని చెప్పారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించి వారి భవిష్యత్ విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రాలయంలో అనుమతులు లేని నిర్మాణాలు, వెంచర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం : కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** మంత్రాలయం పట్టణంలో అనుమతులు లేకుండా లాడ్జీలు, వెంచర్లు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కుడా చైర్మన్ హెచ్చరించారు.ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... గతంలో కొంతమంది అధికారుల అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా లాడ్జీలు నిర్మించి నిర్వహిస్తున్నట్లు పరిశీలనలో వెల్లడైందన్నారు. బోర్డింగ్ హౌస్ పేరుతో అనుమతులు తీసుకుని, వాటిని లాడ్జీలుగా వినియోగిస్తున్న కొన్ని ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. బోర్డింగ్ హౌస్ అనుమతులు కేవలం నివాస అవసరాలకే పరిమితం అవుతాయని, వాటిని వ్యాపార కార్యకలాపాలకు ఉపయోగించడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. అదేవిధంగా నాన్ అప్రూవల్ లేఅవుట్లు, ప్లాట్ల విక్రయాలపై కూడా దృష్టి సారించామని తెలిపారు. నాన్ అప్రూవల్' ప్లాట్లను నిబంధనల ప్రకారం అప్రూవల్ పొందిన తర్వాత మాత్రమే విక్రయించాలని సూచించారు. తుంగభద్ర నది పరివాహక ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న బఫర్ జోన్ పరిధిలో కొంతమంది రోడ్లు వేసి ప్లాట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించామని, ఇటీవల స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. బఫర్ జోన్ పరిధిలో ఉన్న భూములకు అనుమతులు వచ్చే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ప్లాన్ అప్రూవల్' లేకుండా ప్లాట్లు విక్రయించడం ద్వారా ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అలాంటి చర్యలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.మంత్రాలయంలో నిబంధనలకు విరుద్ధంగా నాన్ అప్రూవల్ వెంచర్లు వేసినా, అనుమతులు లేకుండా లాడ్జీలు నిర్మించినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే అక్రమ నిర్మాణాల తొలగింపుకు కూడా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారులు కుడా నిబంధనలకు సహకరించాలని కుడా చైర్మన్ కోరారు.

# రాయలసీమ యూనివర్సిటీ నుండి విద్యార్థి సంఘాల నాయకులను తొలగించడం అన్యాయం.

### యూనివర్సిటీ లోకి విద్యార్థి సంఘాలు నాయకులు ని అనుమతించకుంటే రాయలసీమ యూనివర్సిటీ ని ముట్టడిస్తాం.... ఆర్ ఎస్ ఏ



**కోవెలకుంట్ల జూన్ 13 నంది పత్రిక** రాయలసీమ యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులను అక్రమ కేసులు పెట్టి వేధించి యూనివర్సిటీ నుంచి తొలగించడం అన్యాయము అక్రమమని రాయలసీమ విద్యార్థి సంఘం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బందెల ఓబులేసు అన్నారు. శనివారం లంజల ఓబులేసు ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ లో జరిగే అన్యాయాలు అక్రమాలు, వీసీ యొక్క అరాచకాలు గురించి పోరాడుతున్న ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు పైన అక్రమ కేసులు ఎత్తి వేయాలి మరియు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ ల ను రాయలసీమ యూనివర్సిటీ నుండి తొలగించడం చాలా దుర్మార్గమైన చర్య, అంతేకాకుండా, ఎన్నో ఏండ్లుగా ఉద్యమాలు చేస్తూ విద్యార్థుల కోసం వారి సంక్షేమమం కోసం పోరాడుతుంటే నిర్ధాక్షిణ్యంగా వారిని తొలగించడం సరికాదని ఆయన అన్నారు.లి అంతేకాకుండా ప్రస్తుత రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా వున్నప్పుడు ల్యాబ్ పరికరాల్ కొనుగోలు పై అవకతవకలు లక్షలు లో ఖర్చులు, ఇతర బిల్లులు లో అవకతవకలు జరిగాయి.దేశంలో ఎక్కడ లేని యూనివర్సిటీ లోని ఓ కాంట్రాక్టు ఉద్యోగికి 95వేల రూపాయలు జీతం ఇవ్వడం.నిబంధనలు కు విరుద్ధం గా యూనివర్సిటీ పరిధిలో ని 6 బి ,ఎడ్ కాలేజీ ల కు బినామీ గా ఉండడం.వర్సిటీలో ని పురుషులు వసతి గృహం లోని ఓ బ్లాకు కు ++3 అనుమతి తీసుకొని బిల్లులు మంజూరు చేసుకొని ++2నిర్మించి ఆ సొమ్మును కాజేయడం జరిగింది.కాబట్టి రాయలసీమ యూనివర్సిటీ లో జరిగిన అక్రమాలకు కేరాఫ్ అడ్రెస్స్ గా నిలిచి న యూనివర్సిటీ వీసీ మరియు రిజిస్టర్ పైన చర్యలు తీసుకోవాలని మంత్రి వర్యులు టీజీ భరత్ కూడా లెటర్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజీపి కి విచారణ చేయాలనీ సిఫార్సు లేఖ వ్రాయడం జరిగింది కావున రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో జరిగిన అక్రమలను బయట కు తీసి వాటి విచారణ జరిపించాలని కోరిన విద్యార్థి సంఘాల నాయకులు ను యూనివర్సిటీ నుండి తొలిగించడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.. వారిని తిరిగి మల్లీ యూనివర్సిటీ లోకి తీసుకోవాలని లేని పక్షం లో రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాయలసీమ యూనివర్సిటీ ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో రమేష్, భాను, రవి, కేశవ్, భాస్కర్, తదితరులు ఫాల్గొన్నారు

## తంగడంచా గ్రామంలో భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్... ఎస్సై. కే మల్లికార్జున

### మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం...



**జూపాడుబంగ్లా: జూన్: 13: (నంది పత్రిక )** మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ. సునీల్ షోరాణ్ ఖూూ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయ పర్యవేక్షణలో మాదక ద్రవ్యాల బెడదను సమాజం నుండి పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు నిరంతర కృషి చేస్తున్నారు. మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున మరియు పోలీసు సిబ్బందితో కలిసి విస్తృతమైన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కే. మల్లికార్జున మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలకు అరికట్టేందుకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాల జాగ్రత్తగా వ్యవహరించాలి. అనుమానస్పద కాల్స్, సందేశాలకు స్పందించవద్దని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా టాపిక్ నిబంధనలో పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. యువత మత్తు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబ పరముగా తీవ్ర నష్టాలు జరుగుతాయని వివరించారు. మత్తు పదార్థాల కారణంగా అనేకమంది యువకులు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గ్రామంలోని పలు అనుమానిత గృహాలు వాణిజ్య సంస్థలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. గ్రామస్తుల శీదరితో కలిసి సామూహిక మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. తంగడంచ గ్రామం ప్రశాంతంగా ఉందని నిరంతరం పోలీసుల పరివేక్షణలో ఉంటుందని తెలిపారు. నేరాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం ఎంతో కీలకమని, నేర రహిత సమాజ స్థాపన ప్రతి పౌరుడి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## అఖిలభారత రజక సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మొగ్గ అనిల్ కుమార్ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.



**సిరివెళ్ల (నంది పత్రిక)** అఖిలభారత రజక సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనిల్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా యాలూరు గ్రామంలో అఖిల భారత రజక సంఘం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రజక ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మొగ్గ అనిల్ కుమార్ గారి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిలభారత రజక సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు రజకుల కోసం పోరాటాలు చేస్తూ ఇరు రాష్ట్రాల్లో మంచి పేరు సంపాదించుకున్నటువంటి వ్యక్తి అని సేవాభావం గల వ్యక్తి అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. శనివారం నాడు ఆయన పుట్టినరోజు సందర్భంగా యాల్లూరు గ్రామంలో కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మదిలేటి, సుబ్బరాయుడు, సుమంత్, నాగరాజు, లక్ష్మన్న, రమణ, నాగేష్, శివ తదితర రజక సోదరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ కి ముగ్గురు విద్యార్థులు ఎంపిక

**జూపాడుబంగ్లా :జూన్: 13: (నంది పత్రిక )** మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు 1. ఈ. సృజన గౌడ్ ,2. సి మోక్షేశ్వరి 3. ఎస్ ఎండి సాడ్ ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



## మహిళల భద్రత పోలీసుల ప్రధాన లక్ష్యం

### బాల్య వివాహాలు, పోక్సో, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన



**వెలుగోడు, జూన్ 13 (నంది పత్రిక):** మహిళలు, బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వెలుగోడు మండలం గుంతకంద్యాల గ్రామంలో శుక్రవారం సాయంత్రం మహిళలకు అవగాహన కల్పించారు.ఈ ముఖ్య అతిథులుగా డీఎస్పీ రామాంజి నాయక్, సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై బి. సురేష్ హాజరై మహిళలకు పలు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మహిళలపై జరిగే వేధింపులు, నేరాల విషయంలో మౌనం వహించకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు.పోక్సో చట్టం ద్వారా చిన్నారులకు రక్షణ, సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల అప్రమత్తత, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలపై అధికారులు వివరించారు. తెలియని లింకులు, ఫోన్ కాల్స్ ద్వారా మోసాలకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు.మహిళలు, యువతులు తమ ధైర్యంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, వారి భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అధికారులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు గ్రామ మహిళలు, యువతులు, స్థానికులు ఉన్నారు. మహిళల రక్షణపై అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించామని పోలీసు అధికారులు తెలిపారు.



# నంద్యాల డీఆర్డీఏ 'వెలుగు'లో చీకటి బాగోతం

## జైల్లో నిందితుడు.. ఆఫీసులో మెడికల్ లీవ్!

**మైనర్ బాలికపై వేధింపులు.. పోక్సో (ఫూజూూ) కేసులో అరెస్టై రిమాండ్‌కు వెళ్లొచ్చిన ఏపీఎం శ్రీనివాస్.**

**జైల్లో ఉన్న వ్యక్తికి టైఫాయిడ్ అంటూ మెడికల్ సర్టిఫికెట్.. వ్యవస్థను బురిడీ కొట్టించిన వైనం.**

**రిమాండ్‌లో ఉన్న నిందితుడికి మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చిన డాక్టర్**

**ప్రభుత్వ ఉద్యోగి అరెస్టైనా సంబంధిత శాఖకు చేరని ఎఫ్ఐఆర్ కాపీ..**

**పోలీసుల తీరుపై తీవ్ర విమర్శ.**

**పోలీసుల నుంచి ఎఫ్ఐఆర్ కాపీ అందకపోవడంతోనే మెడికల్ లీవ్ మంజూరు చేశామన్న వెలుగు పీడీ శ్రీధర్.**

**పోక్సో నిందితుడిని సస్పెన్షన్ నుంచి కాపాడేందుకు తెరవెనుక ఎవరెవరు సహకరిస్తున్నారు?**

**నకిలీ సర్టిఫికెట్ సృష్టించిన నిందితుడిపై, జారీ చేసిన డాక్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్.**

**పోలీసుల నిర్లక్ష్యం, వెలుగు ఆఫీసులో లీవ్ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలి.**

**న్యాయం కోసం జిల్లా ఎస్పీ నీ కలవనున్న బాధితురాలి తల్లిదండ్రులు.**

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 13 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం శివారులోని వైఎస్సార్ నగర్ లో ఇటీవల జరిగిన ఉదంతం.కటకటాల వెనక ఉన్న ఓ కీచకుడు.. దర్జాగా మెడికల్ లీవ్ తో అధికారులను బురిడీ! మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించి పోక్సో (ఫూజూూ) చట్టం కింద అరెస్ట్ అయిన ఓ ప్రభుత్వ ఉద్యోగి వ్యవహారం ఇప్పుడు నంద్యాలలో తీవ్ర దుమారం రేపుతోంది. ఒక తప్పును కప్పిపుచ్చుకునేందుకు.. ఏకంగా వ్యవస్థనే బురిడీ కొట్టించిన ఈ 'వెలుగు' ఉద్యోగి నిర్వాకం. ఆయనో ప్రభుత్వ ఉద్యోగి.. పేరు శ్రీనివాస్.. నంద్యాల డీఆర్డీఏ 'వెలుగు' ఆఫీసులో ఏపీఎం. చేయరాని తప్పు చేసి, గత నెల వైఎస్ నగర్ కు చెందిన మైనర్ బాలికను వేధించిన కేసులో అరెస్టై రిమాండ్‌కు వెళ్లాడు. కానీ, ఇక్కడే అసలు కథ మొదలైంది. జైల్లో ఊచలు లెక్కపెడుతున్న ఈ పెద్దమనిషి.. ఆఫీసు రికార్డుల్లో మాత్రం టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్నాడు! తాను విధులకు రాలేనని భార్య ద్వారా మెడికల్ లీవ్ పెట్టించడమే కాకుండా, డాక్టర్ సర్టిఫికెట్ కూడా సమర్పించడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది.



జైల్లో ఉన్నోడికి బయట ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నట్లు సర్టిఫికెట్ ఎలా పుట్టుకొచ్చింది? పోక్సో నిందితుడికి వ్యవస్థలో అండగా నిలిచిందెవరు? రిమాండ్‌లో ఉన్న వ్యక్తికి టైఫాయిడ్ అంటూ నకిలీ మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చిన ఆ డాక్టర్ ఎవరు? కాసులకు కక్కుర్తి పడి ఓ కీచకుడికి వత్తాసు పలికారా? తప్పు చేసిన నిందితుడు ఎంత క్రిమినలో.. చట్టాన్ని పక్కదారి పట్టించేలా మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చిన డాక్టర్ కూడా అంతే శిక్షార్హుడు. ఈ వ్యవహారంలో ఆ డాక్టర్ పాత్రపై కూడా ఇప్పుడు సవాక్షాలు సంధించాల్సిన అవసరం ఉంది.ఇక ఈ వ్యవహారంలో పోలీసుల తీరు అత్యంత వివాదాస్పదంగా మారింది. ఓ ప్రభుత్వ ఉద్యోగి పోక్సో కేసులో అరెస్టైతే.. ఆ ఎఫ్ఐఆర్ (ఫీ×=) కాపీని సంబంధిత శాఖకు ఎందుకు పంపలేదు? వెలుగు పీడీ శ్రీధర్ స్వయంగా "మాకు పోలీసుల నుంచి ఎటువంటి ఎఫ్ఐఆర్ కాపీ అందలేదు.. అంది ఉంటే అదే రోజు కఠిన చర్యలు తీసుకునేవాళ్లం" అని స్పష్టం చేస్తున్నారు. అంటే, నెల రోజులుగా ఎఫ్ఐఆర్ కాపీని ఎందుకు తొక్కిపెట్టారు? ఇది కేవలం పరిపాలనా వైఫల్యమా? లేక నిందితుడిని సస్పెన్షన్ వేటు నుంచి కాపాడేందుకు జరిగిన తెరవెనుక ఒప్పందమా? అధికారం, డబ్బు ఉంటే చట్టంలోని లొసుగులను ఎలా వాడుకోవచ్చో నంద్యాల ఏపీఎం శ్రీనివాస్ ఉదంతం కళ్లకు కడుతోంది. ఒక పోక్సో కేసు నిందితుడికి వ్యవస్థలో ఇంతమంది వత్తాసు పలకడం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. నకిలీ సర్టిఫికెట్ సృష్టించిన శ్రీనివాస్ పై, దాన్ని జారీ చేసిన డాక్టర్‌పై, అలాగే ఎఫ్ఐఆర్ కాపీని గోప్యంగా ఉంచిన వారిపై సమగ్ర విచారణ జరపాలి. అసలు వాస్తవాలను వెలికితీసి కఠిన చర్యలు తీసుకున్నప్పుడే వ్యవస్థపై సామాన్యుడికి నమ్మకం ఉంటుంది.ఆ ఉద్యోగి ఇప్పటికీ ఆదేశాఖలో ఉద్యోగం చేస్తుండడంతో విషయం తెలుసుకున్న బాధితురాలి తల్లిదండ్రులు న్యాయం కోసం జిల్లా ఎస్పీ నీ కలవనున్నారు .నంద్యాలలో కొందరు వైద్యులు ఆసుపత్రిలో వైద్యం



చేయించుకోకపోయినా కాసులకు కక్కుర్తి పడుతూ ఇలా మెడికల్ సర్టిఫికెట్ లు ఇస్తున్నవారిపై కూడా ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.రోగులను పరీక్షలు చేయకుండా ఫారిన్ తరహాలో ఫోన్లలో వైద్యం చేస్తూ,క్యాజువలిటీ సిబ్బందే టెస్టులు రాస్తున్న వైద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.





# శ్రీశైలం దేవస్థానంలోబంగారు మరియు వెండి వస్తువుల సమర్పణ



**శ్రీశైలం జూన్ 13(నంది పత్రిక)** కాకినాడ జిల్లా, పెద్దాపురానికి చెందిన శ్రీ లలితా ఎంటర్ ప్రైజెస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ మట్టే శ్రీనివాస్, విద్యుల్లత దంపతులు శ్రీ స్వామిఅమ్మవార్లకు పలు వెండి వస్తువులను, బంగారు అభరణాలను సమర్పించారు. బంగారు నామాలు మరియు చంద్రవంక కలిగిన వెండి జటాజూటం, పలు వెండి పూజావస్తువులు మరియు బంగారు రుద్రాక్షమాల, మంగళసూత్రాలను వీరు సమర్పించడం జరిగింది. కాగా సమర్పించబడిన మొత్తం వెండి వస్తువుల బరువు 42 కేజీల 516 గ్రాములు కాగా, బంగారు అభరణాల బరువు 73 గ్రాముల 500 మిల్లీ గ్రాములు. వీటి విలువ సుమారు కోటి రూపాయల దాకా ఉంటుందని దాతలు తెలియజేశారు. ఈ బంగారు అభరణాలు మరియు వెండివస్తువులను దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ ఆలా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ మట్టే శ్రీనివాస్ కుటుంబసభ్యులైన రోహన్, రాకేష్ సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ డైరెక్టర్ మరియు ఆదిత్యకృష్ణ తదితరులు కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావుగారికి అందజేయడం జరిగింది. కార్యక్రమములో స్వామివార్ల ప్రధానార్చకులు వీరయ్యస్వామి, అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు విజయకుమార్ స్వామి, సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు, అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు గంజిరవి, ధర్మప్రచార పర్యవేక్షకులు నాగేశ్వరరావు, అమ్మవారి ఆలయ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, ముఖ్యభద్రతా అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.



# ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ సర్వసభ్య సమావేశం





### ఆళ్లగడ్డ ఆర్టిసి డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక డిపో అధ్యక్షులుగా రమేష్ ప్రధాన కార్యదర్శిగా రోశయ్య కోశాధికారిగా గిరిబాబు డిపో వర్కింగ్ ప్రెసిడెంట్గా జి ఎస్ మనీ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 13 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ యూనిటీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం నాడు జరిగింది పట్టణంలోని టీఎస్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ నందు ఈ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి కేఆర్ శేఖర్ లక్ష్మీకాంత్ జోనల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు రీజనల్ కమిటీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రీజినల్ సెక్రెటరీ శివరాం వర్కింగ్ ప్రెసిడెంట్ వీ పి రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమణ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్మికుల సమస్యలు తదితర అంశాల గురించి వక్తలు వివరించారు రాబోయే రోజుల్లో మజ్దూర్ యూనియన్ జరిపే కార్యక్రమాల గురించి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని ఆలోచన విధానాన్ని యూనియన్ నాయకులు వివరించారు ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి వాటి నిర్వహణ కొరకు ప్రభుత్వమే తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ శక్తి పథకం వలన ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నందున తగినని బస్సులు కొనుగోలు చేసి మరియు సిబ్బంది కొరత లేకుండా చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి డిఏలను ఎన్కామ్మెంటును అలాగే అయ్యారు కూడా ప్రభుత్వం ప్రకటించాలని ఇంకా అనేక అపరిష్కృత డిమాండ్ల పరిష్కారం కొరకు తమ యూనియన్ పోరాటాలు చేస్తుందని తెలిపారు.

అనంతరం ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో మద్దూర్ యూనియన్ నూతన డిపో కమిటీని ఎన్నుకోవడం జరిగింది డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ గా జిఎస్ మనీ ,డిపో ప్రెసిడెంట్ గా రమేష్, సెక్రటరీగా రోశయ్య డిపో కోశాధికారిగా గిరిబాబు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారందరినీ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు ఆర్టీసీ కార్మికులు ఘనంగా శాలువాలు పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా డిపో మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిత్యం పోరాడుతామని వారు తెలిపారు డిపో మజ్దూర్ యూనియన్ నాయకులుగా తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర జిల్లా జోనల్ మజ్దూర్ యూనియన్ నాయకులఅందరికీ డిపో యూనియన్ కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# కాలాతీతాన్ని కాలంతో కొలవగలమా?

'అన్ని మతాలూ సనాతనం వైపే' శీర్షికతో నేను రాసిన (మే 24, 2026) వ్యాసానికి ప్రతిస్పందనగా 'సనాతన ధర్మం, చరిత్ర ఒకటేనా?' అంటూ రాణి శివశంకర శర్మ మే 31న వ్యాసం రాసినారు. కానీ ఆయన ప్రతిస్పందన నా వ్యాసంలోని ప్రధాన అంశాల గురించి లేదు. నా వ్యాసంలో నేను మూడు ప్రధాన అంశాలు ప్రతిపాదించినాను. 1. సనాతనం అంటే ఏమిటి? 2. అన్ని మతాలు 'సనా' అనబడే దేశకాలాతీత సత్యం వైపు పనిచేసేవే 3. ఒక తల్లికి పిల్లలు ఒకరు ముందు, మరొకరు తర్వాతా పుట్టినట్లు మతాలు కూడా సనాతనం నుంచి వెనకా ముందూ పుట్టినాయి. ఆ విధంగా అన్నీ సోదరమతాలే! అన్నీ సనాతన మతాలే! కానీ శివశంకర శర్మ వ్యాసంలో ఈ మూడు అంశాలకు ప్రతిస్పందన లోపించింది. ఈ అంశాలని ఆయన వ్యతిరేకించనూ లేదు, వీటిస్థానంలో కొత్త ప్రతిపాదనలూ చేయలేదు. మరి ఆయన ప్రతిస్పందనకు లక్ష్యం ఏమి? పైగా, ప్రతిపాదన అనే విజ్ఞప్తిని కూడా గౌరవించకుండా అసందర్భ పాండిత్యంతో, అభాండాలతో విజృంభించడంలో ఆయన ఉద్దేశం ఏమిటి? హిందూ ఫాసిస్ట్ అని లేబుల్ వేయడంలో మతలబు ఏమిటి? ఏ సాహిత్య సంస్థను తృప్తిపరచడానికి? ఏ సాహిత్య ముఠాను సంతోషపెట్టడానికి?

నేను 'సనాతనం'ను భౌతికచరిత్రగా కుదించలేదు. కానీ మతాల చుట్టూ భౌతిక చరిత్ర వుంటుంది. దేశకాలాతీత సత్యాన్ని, దేశకాలబద్ధమైన చరిత్రలోకి కుదించే అవివేకమైన చర్యకు ఎవరైనా పాల్పడతారా? 'మతాలన్నీ సనాతనం వైపే' అన్న శీర్షికను చూసి, అది హిందూమత అహంకారం అని భావించినట్లు వున్నారు. కేవలం శీర్షికను బట్టి ప్రతిస్పందించడం అమాయకత్వం కాదా శర్మగారూ? శీర్షిక సరే, వ్యాసమంతా పరుచుకున్న విషయం మాటేమిటి? అది చదివితే మీ అపార్థం తొలగిపోయేది కాదా? ఈ దేశంలోకి ఇస్లాం ప్రవేశం గురించి నేను మాట్లాడలేదు. గాంధార దేశం ఇస్లామీకరణ, గోవా క్రైస్తవీకరణ గురించి పేర్కొన్నాను. విదేశీమతాలు అనే భావన అంబేద్కర్ కాలం నుంచీ వుంది. అతడు ఇస్లాం, క్రిస్టియానిటీని స్వీకరించకుండా బౌద్ధం స్వీకరించడంలో ఆంతర్యం ఏమిటి? ఇంకా అనేక కారణాలు వున్నాయికానీ ఇక్కడ అప్రస్తుతం. అయిననూ విదేశీమతాలను అబ్రహామిక్ మతాలు అని పిలవడానికి నాకు ఏ అభ్యంతరమూ లేదు. ఒక మతం ఎక్కువ, ఒక మతం తక్కువ అని నా వ్యాసంలో ఎక్కడైనా రాసివున్నానా? నేను అబ్రహామిక్ మతాలను కురచ మతాలు అని ఎక్కడా రాయలేదు. హిందూమతంతో పోల్చినపుడు వాటి 'చారిత్రక కాలాలు' కురచగా (వయసు రీత్యా) వుంటాయి అన్నాను. మరోసారి చదవండి. ఇది అనవసరమైన నింద కాదా?ఈ దేశానికి ఒకే దేవుడు వుండాలని, అది రాముడు అనీ! ఒకే గ్రంథం వుండాలని, అది భగవద్గీత అనీ! ఒకే భాష వుండాలని, అది హిందీ అనీ! బోధించే భారతీయ జనతాపార్టీ రాజకీయాలకు నేను దూరం. ఇది పూర్తిగా పాకిస్థాన్ ఇస్లామిక్ స్టేట్‌కు అనుకరణ!

శిలాసదృశమైన మతాన్నిగానీ, సమాజాన్నిగానీ భారతీయ బహుళత్వం కోరుకోదు! నిజమే.. నేను వర్ణధర్మాన్ని తిరస్కరిస్తాను. మీరు భుజం మీద మోస్తారా? పుట్టుకతో మనిషి శూద్రుడు అంటాయట వేదాలు! గుణకర్మలతో ముడిపడిన వర్ణధర్మాన్ని 'పుట్టుక'తో ముడిపెట్టడం నేను వ్యతిరేకిస్తాను.నేను నిష్ఠురమైన సంగతులు మాట్లాడుతున్నానని తెలుసు. అంతమాత్రంచేత ముస్లిం వ్యతిరేకత ఆపాదించడం దుడుకుతనం కాదా? నా పొరుగింటి అల్లాబక్ష్‌ను ఎందుకు వ్యతిరేకిస్తాను? నా బాల్యమిత్రుడు ఖాసీంపీరాను ఎందుకు వ్యతిరేకిస్తాను? కానీ తీవ్రవాదుల జిహాద్ చర్యలకు పులకించిపోయే ముస్లింలను కూడా ప్రేమించమంటారా? జిహాద్‌ను ఖండించే ధైర్యం చేయలేని సెక్యులరిస్టులను ప్రేమించమంటారా? జిహాద్‌ను ఖండింప నిరాకరించే ముస్లిం ఉద్యమకారుల రహస్య అజెండాను మన్నించమంటారా? నేను ప్రస్తావించిన జాతి గురించి మీరు అభ్యంతరం తెలిపారు.

# గొలుసుకట్టు చెరువుల అభివృద్ధితో భూగర్భ జలాల పెంపే లక్ష్యం

### జలధార - జలహారతి పనుల్లో నంద్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శం

### కొలిమిగుండ్ల చెరువుల అనుసంధాన విజయగాథను ముఖ్యమంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, జూన్ 13(నంది పత్రిక):-** జలధారజలహారతి కార్యక్రమం కింద గొలుసుకట్టు చెరువుల అనుసంధానం, బేసిన్‌సబ్ బేసిన్ స్థాయిలో నీటి వనరుల సమర్థ నిర్వహణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా నంద్యాల జిల్లాలో వినూత్న చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. శనివారం అమరావతి నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ శిశుభూషణ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొన్నారు. సమావేశం మధ్యలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనగా, జలధార-జలహారతి కార్యక్రమం కింద జిల్లాల్లో జరుగుతున్న పనుల పురోగతిని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ముఖ్యమంత్రికి వివరించారు. నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల క్యాస్కేడ్ పరిధిలో ఎలాంటి అదనపు వ్యయం లేకుండా కేవలం ఎనిమిది రోజుల్లో 18 కిలోమీటర్ల మేర ఐదు గొలుసుకట్టు చెరువులను విజయవంతంగా అనుసంధానం చేసిన విధానాన్ని రాష్ట్రానికి ఆదర్శప్రాయమైన విజయగాథగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ వినూత్న కార్యక్రమం అమలు విధానం, సాధించిన ఫలితాలను స్వయంగా వివరించాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో బేసిన్, సబ్‌బేసిన్, మైక్రో బేసిన్ స్థాయిల్లో నీటి వనరుల సమగ్ర నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని సీఎంకు నివేదించారు. సర్ఫస్ బేసిన్ల నుంచి డెఫిసిట్ బేసిన్లకు నీటి సమతుల్యత సాధించే చర్యలతో పాటు గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ, చెరువుల సుందరీకరణ, వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు సీఎం కు వివరించారు. భూగర్భ జలాల పెంపును ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ బావులను పీజోమీటర్లుగా వినియోగిస్తూ నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అలాగే డ్వామా సాంకేతిక సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించి, భూగర్భ జలాల మట్టాలను శాస్త్రీయ పద్ధతుల్లో కొలిచే విధానాలను అమలు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ చర్యల ద్వారా నీటి వనరుల సుస్థిర వినియోగం, భూగర్భ జలాల సంరక్షణ, వ్యవసాయ రంగానికి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. భూగర్భ జలాల పెంపు దిశగా జిల్లాలో చేపడుతున్న చర్యల ఫలితంగా మే నెలలో 7.54 మీటర్లుగా నమోదైన నీటి మట్టం, గత నవంబర్ నాటికి 3.51 మీటర్లకు చేరిందని కలెక్టర్ వెల్లడించారు. రానున్న నవంబర్ నాటికి దీనిని 2.51 మీటర్లకు తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, ప్రతి సీజన్‌కు కనీసం ఒక మీటరు మేర భూగర్భ జలమట్టాన్ని మెరుగుపరచాలనే సంకల్పంతో అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. జలధార - జలహారతి కార్యక్రమం కింద నంద్యాల జిల్లాలో మొత్తం 2,103 పనులు మంజూరు కాగా, వాటిలో 894 పనులు పూర్తయ్యాయి, 1,209 పనులు గ్రౌండింగ్ దశలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. పనుల వేగవంతమైన అమలు ద్వారా నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, వ్యవసాయాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ వెల్లడించారు. అంతకుముందు స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇరిగేషన్ శాఖకు చెందిన సూపరింటెండింగ్ ఇంజనీర్లతో చెరువుల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం) పనుల పురోగతిని పరిశీలించారు. సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జోక్యం చేసుకొని, ఇప్పటికే పరిపాలనా అనుమతులు పొందిన పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన ఫలితాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026 సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాలు

## రేపు జూన్ 14న పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం నందు ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమం

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 13 నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం2026 వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లా టూరిస్ట్ టెంపుల్ యోగా యోగాంధ్ర కార్యక్రమం జూన్ 14న ఉదయం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు పెనుగొండలోని శ్రీ వాసవి మాత క్షేత్రంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, పెనుగొండ మండల పరిధిలోని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే పెనుగొండ వాసవి క్లబ్, వాకర్స్ క్లబ్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు మరియు పెనుగొండ పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



**గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా జూన్ 14న ఆన్‌లైన్ యోగా కార్యక్రమం** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 14, 2026న ఉదయం 6.15 గంటల నుండి 7.35 గంటల వరకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా నిర్వహించనున్న ఆన్‌లైన్ యోగా కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు, ఉద్యోగులు మరియు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 1800-315-7008 టోల్-ఫ్రీ నంబర్ ద్వారా నమోదు చేసుకుని, తమ వ్యక్తిగత మొబైల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా విడివిడిగా కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ప్రతి వ్యక్తిగత కనెక్షన్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లెక్కలోకి వస్తుందని, అందువల్ల వీలైనంత ఎక్కువ మంది పాల్గొని ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**యోగా సంగమ్ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి**

అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు, విద్యాసంస్థలు, కమ్యూనిటీ ఆధారిత సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలు వెంటనే యోగా సంగమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నమోదు కోసం:

ష్ట్రజూం://ఎశీస్త్రు.ఖఎబంష్ట్ర.స్త్రశీజ.ఱఅ/ఎశీస్త్రు-ఖఅస్త్రుఎ

జూన్ 21న జిల్లా వ్యాప్తంగా "యోగ సంగమ్" కార్యక్రమాలు జూన్ 21, 2026న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో "యోగ సంగమ్" కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాలు, పార్కులు, కమ్యూనిటీ కేంద్రాలు తదితర ప్రదేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించాలని సూచించారు. కార్యక్రమాలు పూర్తయిన అనంతరం సంబంధిత వివరాలు, ఫోటోలు మరియు పాల్గొన్న వారి సమాచారం యోగా సంగమ్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న కలెక్టర్, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, విద్యార్థులు మరియు సాధారణ ప్రజలు యోగా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

"ఒక భూమి ఒక ఆరోగ్యం కోసం యోగా" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం అని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**హైదరాబాద్/ఏలూరు బ్యూరో చీఫ్, జూన్ 13: నంది పత్రిక** పవిత్ర వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నేత ముస్తఫా మేనల్లుడు సిద్ధికి వివాహం ఇటీవల జరుగగా, వలిమా (రిసెప్షన్) వేడుక శుక్రవారం రాత్రి హైదరాబాద్ అత్తాపూర్ లోని =ఽూణ×ఖవీ 7 జశీఅజవత్ఱశీఅ ఎవత్వతీ లో వైభవంగా జరిగింది. ఈ వలీమా వేడుకకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## హౌసింగ్ అక్రమాలపై ఉక్కుపాదం..!!

### హౌసింగ్ శాఖ సమీక్ష సమావేశంలో అధికారులకు మంత్రి పార్ధసారథి సీరియస్ వార్నింగ్..!

### సెప్టెంబర్ నాటికి పెండింగ్ ఇళ్లు పూర్తి చేయాలి

### స్వాహా చేసిన నిధుల రికవరీకి చర్యలు..



**ప్రొద్దుటూరు బ్యూరో చీఫ్, జూన్ 13 నంది పత్రిక** గతంలో హౌసింగ్ శాఖలో జరిగిన అవకతవకలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది పేద లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. శనివారం మధ్యాహ్నం ప్రొద్దుటూరు ఆర్&బి అతిథి గృహంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.. స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి జిల్లా హౌసింగ్, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో.. హౌసింగ్ లేఅవుట్లలో గృహ నిర్మాణాల పురోగతి, పెండింగ్ పనులు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించిన మంత్రి, గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని స్పష్టం చేశారు. "గత ప్రభుత్వ హయాంలో కొంతమంది అధికారులు, సిబ్బంది చేసిన నిర్వాకం వల్ల పేదలు నష్టపోయారని.. పేదల కోసం కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు వస్తున్నాయి. జరిగిన ప్రతి అక్రమంపై విచారణ జరిపి స్వాహా చేసిన కోట్ల రూపాయలను తిరిగి రికవరీ చేయాలని మంత్రి ఆదేశించారు. మెప్మా మహిళా సంఘాలు, హౌసింగ్ నిర్మాణాలకు సంబంధించిన నిధుల వినియోగంపై వచ్చిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ, ప్రజాధనం దుర్వినియోగం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని బొల్లవరం, రామేశ్వరం, మీనాపురం హౌసింగ్ లేఅవుట్లలో ఇంకా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న సెప్టెంబర్అక్టోబర్ నాటికి పెండింగ్ గృహాలన్నీ పూర్తి చేసి లబ్ధిదారులు కాలనీల్లో నివాసం ఉండేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, "ప్రభుత్వం జీతాలు ఇస్తోంది ప్రజలకు సేవ చేయడానికి.. ఫైళ్లను పెండింగ్‌లో పెట్టడానికి కాదు. ఇకపై నిర్లక్ష్యం, అలసత్వం అస్సలు సహించం. లక్ష్యాలు చేరుకోలేకపోతే ఉద్యోగాలు వదిలి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితులు తెచ్చుకోవాల్సి వస్తుందని ఘాటుగా హెచ్చరించారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి, రాష్ట్రవ్యాప్తంగా గృహ నిర్మాణ కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రతి అర్హ లబ్ధిదారుడు తన ఇంటిలో నివసించే వరకు ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ, ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని హౌసింగ్ లబ్ధిదారుల సమస్యలను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుందని, పెండింగ్ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించి పేదలకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జమ్మలమడుగు ఆర్డీఓ శిరీష, హౌసింగ్ సీఈ వేణుగోపాల్, జిల్లా హౌసింగ్ పీడి రాజారత్నం, తహశీల్దార్ ఉదయ భాస్కర్, హౌసింగ్ డీఈలు సంబందిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# పేదల సొంతింటి కలను సాకారం చేస్తాం..!





### రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి హౌసింగ్ పథకంలో అక్రమాలపై విచారణ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి.. బొల్లవరం హౌసింగ్ లేఅవుట్ పరిశీలన, లబ్దిదారులతో ముఖాముఖి

**ప్రొద్దుటూరు, జూన్ 12:** పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వ హయాంలో హౌసింగ్ పథకం అమలులో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి అర్హులందరికీ న్యాయం చేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. గురువారం ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని బొల్లవరం హౌసింగ్ లేఅవుట్‌ను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి సందర్శించిన మంత్రి అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "పేదలకు సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు.. వారి జీవితానికి భద్రత, గౌరవం అన్నారు. ప్రొద్దుటూరులో ఒక్క అర్హుడూ ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే మా సంకల్పం" అన్నారు. గతంలో హౌసింగ్ పథకం అమలులో అనేక అవకతవకలు జరిగాయని, లబ్ధిదారుల ఎంపిక, ప్లాట్ల కేటాయింపు, గృహ నిర్మాణాల నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యంగా మెప్మా మహిళా సంఘాలకు సంబంధించిన నిధుల వినియోగంలో సుమారు రూ.48 కోట్ల మేర గోల్‌మాల్ జరిగినట్లు ఫిర్యాదులు అందాయని, వాటిపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పేదల కోసం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసిన వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. "పేదల కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి సరైన లబ్ధిదారునికే చేరాలి. గతంలో ఎక్కడైనా అన్యాయం జరిగి ఉంటే దాన్ని సరిదిద్దడం మా బాధ్యత. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం" అని మంత్రి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో హౌసింగ్ కార్యక్రమం పురోగతిని వివరిస్తూ, రామేశ్వరం, బొల్లవరం, మీనాపురం లేఅవుట్లలో మొత్తం 4,82,481 సెంట్ల విస్తీర్ణంలో 23,068 ప్లాట్లు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే 19,924 ప్లాట్లు లబ్ధిదారులకు కేటాయించగా, మిగిలిన 3,144 ప్లాట్లను కూడా త్వరలో అర్హులైన పేదలకు అందజేస్తామని చెప్పారు. అలాగే నియోజకవర్గంలో ఇప్పటివరకు 15,043 ఇళ్లకు అనుమతులు మంజూరు చేశామని, అందులో పట్టణ ప్రాంతాల్లో 11,655 ఇళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3,388 ఇళ్లు ఉన్నాయని వెల్లడించారు. రామేశ్వరం లేఅవుట్‌లో 7,647 ప్లాట్లలో 6,712, బొల్లవరం లేఅవుట్‌లో 10,462 ప్లాట్లలో 9,373, మీనాపురం లేఅవుట్‌లో 4,959 ప్లాట్లలో 3,839 ప్లాట్లు ఇప్పటికే లబ్ధిదారులకు కేటాయించినట్లు తెలిపారు. బొల్లవరం లేఅవుట్‌లో గృహ నిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులకు త్వరలోనే ఇళ్లను అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేఅవుట్లలో తాగునీరు, విద్యుత్, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గృహ నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని పేర్కొన్న మంత్రి, ఇప్పటివరకు సుమారు 4.50 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మరో 4 లక్షల ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలు అందజేస్తామని వెల్లడించారు. "ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించేందుకు సొంత ఇల్లు అత్యంత అవసరం. పేదల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం. ఇంటి స్థలం నుంచి గృహ నిర్మాణం వరకు అన్ని దశల్లో ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని గృహరహిత కుటుంబాలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ... ప్రొద్దుటూరులో ఒక్క అర్హుడూ ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే మా సంకల్పం" అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో హౌసింగ్ లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి మంత్రి పార్థసారథి ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో హౌసింగ్ పథకం అమలులో అనేక లోపాలు, అక్రమాలు చోటుచేసుకోవడంతో వేలాది మంది పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించకపోవడం, నిర్మాణాలు మధ్యలో నిలిచిపోవడం, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టాయని చెప్పారు. బొల్లవరం హౌసింగ్ లేఅవుట్‌లో అనేక ఇళ్లు అసంపూర్తిగా ఉండటంతో లబ్ధిదారులు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిలిచిపోయిన గృహ నిర్మాణాలను తిరిగి గాడిలో పెట్టేందుకు చర్యలు ప్రారంభించిందన్నారు. నిర్మాణాలు పూర్తిచేసే లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రొద్దుటూరు

నియోజకవర్గంలోని రామేశ్వరం, బొల్లవరం, మీనాపురం లేఅవుట్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, అంతర్గత రహదారులు వంటి మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. హౌసింగ్ పథకానికి సంబంధించిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మెప్మా మహిళా సంఘాల నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని, విచారణలో వాస్తవాలు బయటపడితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీఓ శిరీష, హౌసింగ్ సీఈ వేణుగోపాల్, జిల్లా హౌసింగ్ పీడి రాజారత్నం, తహశీల్దార్ ఉదయ భాస్కర్, హౌసింగ్ డీఈలు సంబందిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.






## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిన అంగన్వాడీలకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్!

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ పదవులకు రాజీనామా సమర్పించి, ఎన్నికల్లో ఓటమి చెందిన అంగన్వాడీ టీచర్లు, సహాయకులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. సదరు పోస్టుల్లో ఇప్పటి వరకు కొత్త నియామకాలు జరగని పక్షంలో, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జూన్ 13న అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలనే ఆకాంక్షతో ఉద్యోగాలను సైతం త్యాగం చేసిన అంగన్వాడీ సిబ్బందికి ప్రభుత్వ నిర్ణయం పెద్ద ఊరటనిచ్చింది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, సదరు స్థానాలు ఖాళీగా ఉన్న పక్షంలో వారిని తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది.

ఈ నిర్ణయంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పందిస్తూ, అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం,

ఆరోగ్య సేవలు అందించడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# ఆప్కాస్ ఉద్యోగులందర్నీ వెంటనే పర్మినెంట్ చేయాలి. ఆప్కాస్





**ఉద్యోగులకు 12వ పిఆర్సి ప్రకటించాలి. రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి. ఆప్కాస్ ఉద్యోగుల జిల్లా సదస్సు డిమాండ్.**

**ఏలూరు బ్యూరో చీఫ్ జూన్ 13 నంది పత్రిక** ఆప్కాస్ ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 12వ పిఆర్సి ప్రకటించాలని,ఆప్కాస్ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని నేడు ఏలూరులో జరిగిన ఆప్కాస్ ఉద్యోగుల జిల్లా సదస్సు డిమాండ్ చేసింది. ఆప్కాస్ ఉద్యోగుల జిల్లా సదస్సు నేడు ఏలూరు ఆర్.ఆర్ పేటలోని శ్రీ కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో లావేటి కృష్ణారావు, రేలంగి నాగరాజు, టి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో జిల్లా జేఏసీ చైర్మన్, జిల్లా ఎన్జీవో అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, ఆప్కాస్ ఉద్యోగులను ఎ.పి. హైకోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

ఆప్కాస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేయబోయే ఆందోళనలకు ఏపీఎన్జీవోస్ సంఘం తరఫున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు బి. సాల్మన్ రాజు మాట్లాడుతూ అప్కాస్ ఉద్యోగులను, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తక్కువ వేతనాలతో పని చేయించుకోవడం శ్రమదోపిడి చేయడమేనని, ప్రభుత్వమే శ్రమ దోపిడీ చేయడం దుర్మార్గమని హైకోర్టు పేర్కొన్నదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, వారికి చట్టబద్ధంగా రావలసిన జీతభత్యాలు అన్ని పూర్తిస్థాయిలో చెల్లించాలని కోరారు. ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్రంలోని 70 వేలకు పైగా కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసిందని, భవిష్యత్తులో ఆ రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని ప్రకటించిందని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో కూడా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేసి, భవిష్యత్తులో ఈ బానిస వ్యవస్థ లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ సదస్సులో ఏ.పీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సోమయ్య మాట్లాడుతూ గత 20-- 25 సంవత్సరాలుగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ఆప్కాస్ ఉద్యోగులు స్కేలు లేక, డిఏ లేక, హెచ్ఆర్ఏ, ఇంక్రిమెంట్లు, గ్రాట్యుటీ,పెన్షన్ తదితర సౌకర్యాలు లేక తక్కువ జీతాలతో వెట్టిచాకిరిలో మగ్గుతున్నారని అన్నారు. ఇవన్నీ సాధించుకోవడం కోసం , పర్మినెంట్ కోసం ఆప్కాస్ ఉద్యోగులు ఐకమత్యంతో ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సదస్సులో మున్సిపల్ ఇంజనీరింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే, వెంకటరామయ్య, కె. సాంబశివరావు, ఏ.పీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఏలూరు నగరనాయకులు జీ. వెంకటేశ్వరరావుఏ బాలు, జంగారెడ్డిగూడెం నాయకులు కొత్తూరు శ్రీను, ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకటరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.ఈ సదస్సు ఆప్కాస్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,12వ పిఆర్సి ప్రకటించాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంపుదల కోసం రానున్న కాలంలో దశల వారి ఉద్యమం చేపట్టాలని తీర్మానించింది. ఈ సదస్సులో మున్సిపల్ రంగం, ఆయిల్ ఫెడ్ రంగం, పిసిబి, పశుసంవర్ధక శాఖ, వైద్య శాఖ, వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఆప్కాస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 15న తెరుచుకోనున్న పాఠశాలలు

## స్కూలు బస్సుల ఫిట్నెస్పై సర్వత్రా ఆందోళన

## వాహనాల ఫిట్నెస్పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ

ఈ నెల 15 నుంచి స్కూళ్లు తెరుచుకోనున్నాయి. కొత్త విద్యాసంవత్సరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. జూన్ 12 నుంచే ప్రారంభం కావాల్సిన స్కూళ్లు ఎండల కారణంతో 15 నుంచి తెరచుకోనున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫిట్నెస్ లేకుండా బస్సులు తిప్పితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని వాపోతున్నారు. దీంతో విద్యాసంస్థల వాహనాలకు ఫిట్నెస్ తప్పనిసరి అని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫిట్నెస్ లేని, విద్యార్థులను లెక్కకుమించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెహికల్స్కు పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ఓవర్ లోడ్తో వాహనాలు నడిపితే వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యా సంస్థల బస్సులు ఉండగా 22,158 బస్సులు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్లు, కళాశాల యాజమాన్యాలు ఫీజులపై ఉన్న శ్రద్ధ, బస్సుల ఫిట్నెస్పై కూడా ఉండాలని పేర్కొంటున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాదానికి దారి తీసే అవకాశముందని వాపోతున్నారు. స్కూల్ బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, బస్సు ఎడమ వైపు పూర్తిగా కనిపించేలా ఉండాలి. వాహనాలు తప్పనిసరిగా పూర్తి కండీషన్లో ఉండాలని అధికారులు పేర్కొన్నారు. బస్సు, వ్యాన్కు రెండు వైపులా మిర్రర్స్ ఉండాలని, డ్రైవర్ వయస్సు 60ఏళ్లకు మించరాదని పేర్కొంటున్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, డ్రైవర్లు మూడు నెలలకోసారి షుగర్, బీపీ, గుండె పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే, ప్రతీ బస్సుకు ఒక అటెండర్ ఉండా లని, బస్సులో అగ్నిప్రమాద నివారణ పరికరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా వెల్లడిస్తున్నారు. విద్యార్థులను తీసుకొచ్చే వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలి. పాఠశాల ఉన్న ప్రాంతంలో రహదారిపై స్కూల్ జోన్ సైన్ బోర్డులు, రహదారి పై ప్రత్యేక రంగులు వేయించాలి. విద్యార్థులున్నారనే సంకేతాన్ని వాహనాల డ్రైవర్లు దూరం నుంచే గుర్తించేలా పిల్లల ఛాయాచిత్రాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. తరగతుల ప్రారంభం, ముగింపు సమయాల్లో రహదారిపై గేటు వద్ద రద్దీ సమస్య లేకుండా చూడాలి. పిల్లలు, వారి తల్లిదండ్రులు రోడ్డు దాటేలా జీబ్రా క్రాసింగ్లు ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తాం అని తెలిపారు. ఫిట్నెస్ లేకుండా తిరిగే స్కూల్ బస్సుల యాజమా న్యాలపై కఠినచర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలల బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. భద్రతా ప్రమాణాలు పాటి స్తూ పాఠశాలల బస్సులు నడపాలి. అనుభవం ఉన్న డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా బస్సుల స్థితిపై ఫీడ్బ్యాక్ తీసుకొని పాఠశాలల యాజమాన్యాలకు రీమార్కులు తెలియజేయాలి. ప్రమాదా లు జరుగకుండా పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రు లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఎల్నినో కార్యాచరణ ఏదీ ?

ఎల్నినో హెచ్చరికల నేపథ్యంలో పాలకులు అప్రమత్తం కావాల్సి ఉంది. ముఖ్యంగా సాగు, తాగునీరుతో పాటు, వ్యవసాయ విధానంపై ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కావాల్సి ఉండగా అంలాంటిదేమీ కనిపించడం లేదు. ఇప్పుడు దీని ప్రభావంతో భారతదేశానికి కరువు కాలం కమ్ముకొస్తుంది. దీనిపై ప్రజలను రైతులను అప్రమత్తం చేయడంతో పాటు, కార్యాచరణకు సిద్ధం కావాల్సి ఉంది. నైరుతి రుతు పవనాల రాకతో వర్షాలు పడతాయి.. వ్యవసాయం బాగుంటుందని ఆశిస్తున్న రైతులకు ఇది అశనిపాతం లాంటిదే. ఎల్ నినో వచ్చేసిందని.. ఈ రుతు పవనాల సమయంలో అది మరింత బలపడుతుందని భాతర వాతావరణ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇదే సమయంలో ఎల్ నినో ప్రారంభం అయినట్లు జపాన్ వాతావరణ సంస్థ జూన్ 11వ తేదీన అధికారికంగా ప్రకటించటం విశేషం. పసిఫిక్ సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగటాన్ని ఎల్ నినో అంటారు. సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రత సహజంగా 3.4 డిగ్రీలుగా ఉంటుంది. ఇప్పుడు అది పాయింట్ 5 శాతం పెరిగింది. అంటే సముద్రం నీరు ఉండాల్సిన వేడి కంటే అధిక వేడిగా ఉన్నాయి. దీన్ని ఎల్నినో అంటారు. జూన్ నుంచి ఆగస్ట్ మధ్య కాలంలో ఎల్నినో మరింత బలపడుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. జూలై మధ్య నుంచి తూర్పు పసిఫిక్ అంతటా విస్తరిస్తుందని.. ఇదంతా రుతు పవనాల కాలంలోనే జరుగుతుందని వాతావరణ శాఖ నివేదిక స్పష్టం చేస్తుంది. సహజంగా నైరుతి రుతు పవనాల సీజన్ లో చల్లటి వాతావరణంతోపాటు నికరంగా వర్షాలు పడతాయి. ఎల్నినో ప్రభావంతో సముద్రం నీరు వేడెక్కటం వల్ల సముద్రం నుంచి భూమిపైకి వేడి గాలులు వీస్తాయి. భూమిపై ఎక్కువగా పొడి వాతావరణం ఉంటుంది.

ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. వర్షపాతం తక్కువగా ఉంటుంది. దీంతో కరువు వస్తుంది. దీనికితోడు అక్కడక్కడ కుండపోత వర్షాలు ఉంటాయి. క్లౌడ్ బరస్టులు ఉంటాయి. దీని వల్ల విపత్తులు వచ్చే ప్రమాదం ఉంది. వర్షాలు తక్కువగా ఉండటం వల్ల నీళ్ల కొరత ఏర్పడుతుంది. మంచి నీళ్లకు.. సాగునీటికి ఇబ్బందులు తలెత్తుతాయి. వ్యవసాయానికి అవసరం అయిన నీళ్లు లేక పంటలు పండవు. ఆదాయం లేక రైతులు, రైతు కూలీలకు ఇబ్బంది వస్తుంది. ఎల్నినో అధికారంగా ప్రారంభం అయిన భారత వాతావరణ శాఖ ప్రకటనతో ప్రభుత్వాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రైతులు పంటలు సాగు చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అన్నింటికి మించి పంటలకు సంబంధించి ఆరుతడి పంటలకు రైతులను ప్రోత్సాహించాలి. సాగునీటి లభ్యత తక్కువగా ఉంటుంది కాబట్టి, వరి లాంటి పంటలకు రైతులు దూరంగా ఉండాలి. మనకున్న వనరులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్యాచరణ సిద్ధం చేయాలి. ఎల్నినోకు కారణం ఓ రకంగా చెప్పాలంటే పర్యావరణ విధ్వంసమే. మన చేజేతులా పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన పాపానికి విపరీత వాతావరణ పరిస్థితులు ఎదుర్కోబోతున్నాం. వాతావరణ మార్పు, పర్యావరణ వ్యవస్థ నష్టం, భూమి ఎడారీకరణ వంటి తీవ్రమైన పరిణామాలతో మానవ-ప్రేరిత పర్యావరణ నష్టం పెరుగుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించడం, భూమి మరియు ప్రకృతిని వాటి సహజ స్థితికి పునరుద్ధరించడం ఇప్పుడు అంరి తక్షణ కర్తవ్యం కావాలి. భూమిని రక్షించడానికి, పునరుద్ధరించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పర్యావరణ విధ్వంసం నిరంతరంగా సాగడంవ వల్ల మన భూమి భవిష్యత్తు ప్రమాదంలో పడింది.

ఎడారీకరణ, భూమి క్షీణత, కరువు అనేది మన కాలంలోని అత్యంత ముఖ్యమైన పర్యావరణ సవాళ్లలో ఒకటి. ఇటీవలే జూన్ 5న

ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నాం. అయినా మనలో మార్పు కానరావడం లేదు. చెరువులను మింగేస్తున్నాం. ప్లాస్టిక్ భూతాన్ని భూమిపైకి వదిలేస్తున్నాం. మన పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్త అవగాహన, కార్యాచరణను ప్రోత్సహించడానికి మాటలతో సరిపెడుతున్నాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణంపై దృష్టి సారించి, ఏటా చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి ఎల్నినో ప్రభఆవాలు వచ్చే వచ్చేవి కావు. ఇప్పటికైనా మనమంతా భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి, పద్ధతులపై దృష్టి సారించాలి. మన భవిష్యత్తు, మన తరం, భూమి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఆ వైపు కార్యాచరణను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలి. పర్యావరణ శాస్త్రవేత్తలు,

ప్రేమికులు, సైన్సు సంస్థలు ఎల్నినో దుష్ఫలితాలపై విస్తృతంగా ప్రచారంనిర్వహించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా యువతను ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి. ద ఈ నిని ప్రజా ఉద్యమంగా దిశా నిర్దేశం చేయాలి. అన్ని పర్యావరణ పరిరక్షణ సంస్థలు, వ్యక్తులు ఒక ఉద్యమంలా ఐక్యంగా పనిచేయడం ద్వారా ధరిత్రిని కాపాడుకోవాలి. ఈ క్రమంలో తక్షణంగా ప్రస్తుత విపత్తును తట్టుకునే కార్యాచరణకు రంగం సిద్ధం చేయాలి. కేంద్రం తక్షణమే రాష్ట్రాలతో సంప్రతింపులు జరిపి వ్యయసాయ స ంక్షోభ నివారణకు చర్యలు తీసుకోవాలి. తాగునీటి సమస్యపైనా చర్చించాలి.

# బదిలీల పేరుతో బేరాలు

## ఆరోగ్య శాఖలో డ్రగ్ కంట్రోల్ అధికారుల దందా



ఆరోగ్య శాఖలోని డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్లో బదిలీల పేరుతో బేరాలకు తెరతీశారు. ప్రస్తుతం బదిలీలపై నిషేధం ఉన్నప్పటికి అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. మూడేళ్లు దాటిన జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్లు, డ్రగ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగురు ఏడీలు, 13 మంది డీఐలు మూడేళ్ల నుంచి ఒకే స్థానంలో విధులు నిర్వహిస్తున్నారు. వీరందరిని బదిలీ చేయాలని అధికారులు అంతర్గత ఫైల్ సిద్ధం చేశారు. శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన ఫైల్ ఆగమేఘాల మీద హెల్త్ సెక్రటరీకి చేరింది. రెండు, మూడు రోజుల్లో దీనికి ఆమోదం లభించనుంది. ప్రభుత్వం నిషేధించిన సమయంలో బదిలీలు చేపట్టడం వెనుక మతలబు ఏమిటన్నది ప్రశ్నగా మారింది. బదిలీల పేరుతో తెరవెనుక భారీ స్కెచ్ నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఏడీలు, డీఐలకు కావాల్సిన చోట పోస్టింగ్లు ఇచ్చేందుకు భారీగా వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం, ఏడీలకు కావాల్సిన పోస్టింగ్ ఇచ్చేందుకు రూ.10-15 లక్షలు వసూళ్లు చేస్తున్నారు. అలాగే డీఐల పోస్టింగ్లు రూ.5-10 లక్షల వరకూ బహిరంగంగానే అడుగుతున్నారు. రెండు, మూడు రోజుల్లో బేరాలు పూర్తి చేసుకుని, ఆ తర్వాత బదిలీల ఆర్డర్లు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఆరోగ్య శాఖలో అవినీతిని కంట్రోల్ చేయాలని ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం మాత్రం శూన్యం. కొంత మంది అధికారులు తమ జేబులు నింపుకోవడానికి నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు.

# కొండవీటి వాగు.. పాల వాగులపై 69 వంతెనల నిర్మాణం

**వర్షాకాలం దృష్ట్యా శరవేగంగా పనుల నిర్మాణం పూర్తికి చర్యలు**

**నిర్మాణాలను పూరిశీలించిన మంత్రి నారాయణ**

**జగన్ విమర్శలను మరోమారు తిప్పికొట్టిన మంత్రి**

అమరావతిలో కొండవీటి వాగు.. పాల వాగులపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ పరిశీలించారు. అమరావతిలో మంత్రి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. అమరావతిలో 69 వంతెనల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంతెనల వద్ద మట్టి, తాత్కాలిక కట్టలు తొలగించాలని అధికారులకు సూచించారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కాలువల పనులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైతే జేసీబీలతో వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఏడాది నాటికి ఎక్కువశాతం వంతెనల పనులు పూర్తి కానున్నాయని మంత్రి నారాయణ వివరించారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అమరావతి హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం కేంద్ర ప్రాజెక్టుల కంటే తక్కువని స్పష్టం చేశారు. హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.3,393 మాత్రమే ఖర్చు అవుతోందని వివరించారు. కేంద్ర నివాస సముదాయాల వ్యయం చదరపు అడుగుకు రూ.3,945 ఖర్చు చేస్తున్నట్లు మంత్రి నారాయణ వివరించారు. గెజిటెడ్ అధికారుల నివాసాల కోసం రూ.1003 కోట్లతో టెండర్ వేయగా చదరపు అడుగుకు రూ.3,684 మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్కి రూ.1234 కోట్లతో టెండర్ వేయగా, చదరపు అడుగుకు రూ3,945 ఖర్చు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. రాజధాని అభివృద్ధిలో భాగంగా సీఆర్డీఏ ఆధ్వర్యంలో వాగులపై 43 వంతెనలు, ఎల్పీఎస్ లేఅవుట్లలో మరో 26 వంతెనలు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వివరాలు తెలుసుకున్న తర్వాత అయినా ప్రతిపక్ష నేత అమరావతి నిర్మాణాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. రాజధాని అమరావతి పరిధిలోని కొండవీటి వాగు, పాలవాగులపై మొత్తం 69 బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ రెండు వాగులపై జరుగుతున్న వంతెనల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అమరావతిలో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ రెండు వాగులపై మొత్తం 69 బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందని, వర్షపు నీరు సాఫీగా సాగిపోయేలా ఇంజనీరింగ్ ప్రణాళికలతో పనులు వేగవంతం చేశామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిందన్నారు. అమరావతి భవనాల నిర్మాణ వ్యయంపై వైసిపి నేతలు చేస్తున్న ఆరోపణలను మంత్రి తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి చదరపు అడుగుకు రూ. 3,945 ఖర్చు అవుతుంటే, అమరావతి హ్యాపీనెస్ట్ నిర్మాణానికి రూ. 3,393, గెజిటెడ్ అధికారుల నివాసాలకు రూ. 3,684 మాత్రమే వ్యయం అవుతోందని తెలిపారు. ఐకానిక్ భవనాలు కావడం వల్లే కొన్నింటికి కొద్దిగా ఖర్చు ఎక్కువ అవుతుందని, పార్లమెంట్ భవనానికైనా, తెలంగాణ సచివాలయం నిర్మాణానికైనా తొలిసారి పిలిచిన టెండర్లుకి.. పూర్తయ్యేనాటికి భారీగా ఖర్చయిందని.. ఖర్చు పెరగడం సహజమేనని పేర్కొన్నారు. వైసిపి నాయకులు ఇకనైనా అబద్ధపు ప్రచారాలు మానకపోతే వచ్చే ఎన్నికల్లో వారికి 11 సీట్లు కూడా రావంటూ ఘాటుగా ఎద్దేవా చేశారు.

# మోదీ వల.. విపక్షం విలవిల

రాజకీయాలలో విలువలు పతనమయ్యాయి. 'జో జీతేగా వహీ సికందర్' అన్నట్టుగా పరిస్థితి మారింది. ఎన్డీయే నాయకుడిగా ప్రధాని మోదీ బాహుబలిగా ఎదగగా, ప్రతిపక్ష ఇండియా కూటమి సమర్థ నాయకత్వం కొరవడి మోదీని ఢీకొనలేక డీలాపడిపోయింది. ప్రధాని మోదీ రాజకీయ ఎత్తుగడలను అర్థం చేసుకోలేని ఇండియా కూటమి తన ఉనికిని చాటుకోవడానికి సతమతమవుతోంది.ప్రధాని మోదీ దేశ ప్రజలు, ముఖ్యంగా యువత మనోభావాలను పసిగట్టి అందుకు తగిన వ్యూహాలను రూపొందించుకొని ఎన్నికల్లో విజయాలు సాధిస్తుండగా, ఇండియా కూటమి నేతలు మాత్రం పాత చింతకాయ పచ్చడి ఆలోచనలతోనే అడుగులు వేస్తున్నారు. దీంతో ఇండియా కూటమి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది.ప్రాంతీయ పార్టీలు, కాంగ్రెస్ బలంగా ఉన్న రాష్ట్రాల్లో బలమైన నేతల కోసం మోదీ అన్వేషణ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే హరీశ్ రావు కోసం తెర వెనుక ప్రయత్నాలు కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డిని తనతో చేతులు కలపాలని బహిరంగంగానే ఆయన కోరారు. ఈ మాట సరదాగా అన్నట్టు పైకి అనిపించినా ప్రధాని ఆంతర్యం అర్థం కావాల్సిన వారికి అర్థమైంది.నిన్నటి వరకు కేంద్రంలో బీజేపీని గద్దె దించుతామని గర్జించిన దీదీ మమతా బెనర్జీ ఇప్పుడు తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు తృణమూల్ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడానికి కూడా సిద్ధపడుతున్నట్టు వార్తలొస్తున్నాయి. ఒకప్పుడు కాంగ్రెస్లోనే ఉండిన ఆమె ఆ పార్టీతో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేయడం గమనార్హం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏకబిగిన మూడు సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నాయకుడిగా నరేంద్ర మోదీ దేశ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సంబరాలు జరుపుకోగా, మోదీని నిలువరించడం ఎలా? అని ప్రతిపక్ష ఇండియా కూటమి తల పట్టుకుంటోంది. నిజానికి భారత తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ, ఆయన కుమార్తె ఇందిరా గాంధీ... మోదీకంటే ఎక్కువ రోజులు ప్రధానమంత్రులుగా కొనసాగారు. నెహ్రూ సైతం మూడు పర్యాయాలు వరుసగా ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ వయోభారం, అనారోగ్య సమస్యలతో ప్రధానమంత్రిగా ఉండగానే కన్నుమూశారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడే హత్యకు గురయ్యారు. ఈ కారణంగా ప్రధాని మోదీ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. రాజకీయాలలో ఈ శతాబ్దం నాది అని మోదీ సగర్వంగా చెప్పుకోగలుగుతున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజులతో పోల్చితే వర్తమాన రాజకీయాలలో ఎన్నో మార్పులు వచ్చాయి. రాజకీయాలలో విలువలు పతనమయ్యాయి. 'జో జీతా వహీ సికందర్' అన్నట్టుగా పరిస్థితి మారింది. ఎన్డీయే నాయకుడిగా ప్రధాని మోదీ బాహుబలిగా ఎదగగా, ప్రతిపక్ష ఇండియా కూటమి సమర్థ నాయకత్వం కొరవడి మోదీని ఢీకొనలేక డీలాపడిపోయింది.

# విజయ్ కుటుంబంలో అనూహ్య పరిణామం

రంగంలోకి దిగిన విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్

తమిళనాడు సీఎం విజయ్ జోసెఫ్ సంసారం చక్కదిద్దే పనిలో ఆయన తల్లి శోభ రంగంలోకి దిగినట్లు సమాచారం. సిఎం కావడంతో విజయ్ ప్రస్తుతం ప్రజాసేవలో మునిగిపోయారు. పదవి చేపట్టిన దగ్గరనుంచి ఆయన ప్రజలకు మంచి చేయాలని చూస్తున్న వేళ క్షణం తీరికి లేకుండా ఉన్నారు. ఇంకోపక్క ఇండస్ట్రీ కూడా దగ్గరగానే ఉంటున్నారు. ఇక ఇదంతా పక్కన పెడితే.. విజయ్ వ్యక్తిగత విషయం ఒకటి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గత కొంతకాలంగా విజయ్, ఆయన భార్య సంగీత విడివిడిగా ఉంటున్న విషయం తెల్సిందే. ఎన్నికల సమయంలో విజయ్ భార్య సంగీత.. తన భర్త నటి త్రిషతో రిలేషన్ లో ఉన్నారని, తనను, తన పిల్లలను ఆయన మోసం చేశారని, తనకు విడాకులు ఇప్పించాలని కోర్టులో కేసు వేశారు. విజయ్ సీఎం అయ్యినప్పుడు కానీ, ప్రమాణ స్వీకారం అప్పుడు కానీ.. సంగీత, పిల్లలు ఆయన పక్కన లేరు.

# నేడే హనుమకొండలో టి ఎస్ డి ఎఫ్ సదస్సు

## విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మిద్దాం తెలంగాణ సర్వజన డెమోక్రటిక్ ఫోరం సమాలోచన సదస్సును జయప్రదం చేయండి

తెలంగాణ రాష్ట్రంతో పాటు భారత దేశంలోనూ ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక రాజకీయ స్థితిగతులపై చర్చించి రాజ్యాంగ విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మించడం కోసం నేడు (ఆదివారం) హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో జరుగు సమాలోచన సదస్సుకు మేధావులు, సామాజిక వేత్తలు, ప్రజా సంఘాల నాయకులు, మహిళలు, విద్యార్థి, కార్మిక, కర్షక నాయకులు కదలి రావాలని తెలంగాణ సర్వజన డెమోక్రటిక్ ఫోరం సమన్వయకర్త ధారావత్ ప్రేమ్ చంద్, డెమొక్రటిక్ మాస్ మూమెంట్ రాష్ట్ర నాయకులు దూడల సాంబయ్య, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, ప్రజాస్వామిక వాది డాక్టర్ రాజ్ మహ్మద్ లు పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయ సమావేశంలో వారు మాట్లాడారు.

దేశంలో జరుగుతున్న వనరుల పరాయికరణ, పెరుగుతున్న పేదరికం నిరుద్యోగం, అవినీతి పౌర హక్కులను కాపాడడం, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువలను అమలుపరచడం లాంటి ప్రధాన అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మితం చేయాల్సిన అవసరం ఏర్పడిందని, ఇంతకాలం ప్రజా చైతన్యం ఒక దోపిడి పార్టీని గద్దె దించి ఇంకొక దోపిడి పార్టీని గద్దెనెక్కించడం కోసం మాత్రమే ఉపయోగపడిందని, ఇక ముందు జరిగే ఉద్యమాలు, రాజకీయాలు అందుకు భిన్నంగా ఉండాలని వారన్నారు.




సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం సాధికారత కల్పించే పాలన అవసరమని, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధి పారదర్శక పాలనే లక్ష్యంగా సైద్ధాంతిక విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరమని, దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ కొనసాగుతున్నప్పటికీ, అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చిన తరువాత అమలులో కనిపించడంలేదని, దేశ స్వాతంత్రం మొదలుకొని తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు ప్రజల భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తూ అధికారం చేపడుతున్న పాలకులు ప్రజాస్వామిక పాలనను విస్మరించి దోపిడి పాలనతో ప్రజల మధ్య మరింత అసమానతలను సృష్టిస్తున్నారని అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అసమానతలు కొనసాగడంతో వెనుకబడ్డ అన్ని వర్గాల యువత, రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, సంక్షేమ పథకాలు అవసరమైనప్పటికీ, శాశ్వత అభివృద్ధి, సమాన అవకాశాలు, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో కూడిన రాజకీయ వ్యవస్థ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయాలను అధికార సాధనంగా కాకుండా ప్రజాసేవకు వేదికగా మార్చే అవసరం ఏర్పడిందని, నైతిక విలువలు, సామాజిక న్యాయం, పారదర్శకత, జవాబుదారీ తనం సమగ్ర అభివృద్ధిని కేంద్రబిందువుగా చేసుకుని ప్రత్యామ్నాయ రాజకీయ ఆలోచనలపై మేధావులు, సామాజిక పరివర్తకులు, యువత, ప్రజా, కుల సంఘాల ప్రతినిధులు విస్తృత చర్చ జరపవలసిన అవసరం ఉందని అన్నారు. ప్రజలే కేంద్రంగా ప్రజల అవసరాలే అజెండాగా సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధే లక్ష్యంగా ఉండే రాజకీయ సంస్కృతి ఏర్పడినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని, అందుకోసం అన్ని వర్గాల సామాజిక శక్తులు కలిసికట్టుగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ సర్వజన డెమొక్రటిక్ ఫోరం ఆశిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావుపూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నాయకులు ముగుసాల దేవేందర్ రెడ్డి, మీర్జా అహ్మద్ బేగ్, కె రామ్ కుమార్, సేవాలాల్ సేన నాయకులు మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం



వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన చెవుడు, మూగ దివ్యాంగుడు మచ్చ కృష్ణ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో అదే గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ తన సొంత నిధుల నుండి 40 వేల రూపాయల తో స్టీల్ ను శనివారం బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్, నిషాకర్ రెడ్డి, ఉక్కుర్తి ఎల్లయ్య, సింగం శ్రీను, ముద్దసాని నవీన్ రెడ్డి, మొగిలిపాక పరశురాం, చెన్నారం మహేష్, ఉక్కుర్తి నవీన్, మొగిలిపాక శ్రీకాంత్, గుండాల సాయిరాం, కొండల కార్తిక్, జడిగ గణేష్, భీమనబోయిన సాయికుమార్, జడిగ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించాలి



వలిగొండ నుండి తుర్కపల్లి మీదుగా పాలడుగు వరకు నీరు పారుతున్న భీమలింగం కాల్వలో విపరీతంగా పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకు, చెత్తాచెదారాన్ని వెంటనే అధికారులు తొలగించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు కాల్వలో నీరు ప్రవహించే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాల్వ గుర్రపుడెక్క మొక్కలతో నిండిపోయి, నీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం కలిగిస్తున్న దుస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమ లింగం కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకు వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయని, కాల్వ పొడవునా గుర్రపుడెక్క ఆకు దట్టంగా పేరుకుపోవడం వల్ల సాగునీరు ముందుకు సాగకుండా నిలిచిపోతోందని, దీనివల్ల రైతులకు సకాలంలో నీరందక తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని, వెంటనే అధికారులు స్పందించి గుర్రపు డెక్క ఆకును తొలగించాలని డిమాండ్ చేశారు. మరోవైపున వలిగొండ పట్టణంలో గుర్రపు డెక్క ఆకు పేరుకు పోవడంతో నీరు కలుషితమవుతు దోమల వ్యాప్తి చెంది విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించి యంత్రాల ద్వారా ఆకును తొలగించి కాల్వను శుభ్రం చేయించాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూర శ్రీనివాస్, మెరుగు వెంకటేశం, దుబ్బ లింగం, గర్దాసు నరసింహ, కొండూరు సత్తయ్య, రాధారపు మల్లేశం, శీలం ఇందిర, వేముల లక్ష్మయ్య, ద్యాన బోయిన యాదగిరి, అలకుంట్ల నరసింహ, బొడ్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం పెద్దపీట



వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు

గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత, ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు అన్నారు. శనివారం రోజు హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో వివో భావన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు శంకుస్థాపన చేశారు. తదనంతరం అనంతసాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వివో భవనాన్ని ప్రారంభించి, గ్రామపంచాయతీ భావన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు సమాజానికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళల సంఘాలకు శాశ్వత వేదికగా వివో భవనాలు ఉపయోగపడతాయని సంఘాల సమావేశాలు, పొదుపు కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు వంటి అనేక కార్యక్రమాలకు ఈ భవనాలు కేంద్ర బిందువుగా మారనున్నాయని తెలిపారు. మహిళా సంఘాలు బలోపేతం కావడం ద్వారా వేలాదిమంది మహిళలు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు పొందుతున్నారని, ప్రభుత్వం వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు మరింత సులభంగా వేగంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం గ్రామస్తుల సమస్యలను స్థానికంగానే పరిష్కరించడం అభివృద్ధి కార్యక్రమాల అమలను సమర్థవంతంగా నిర్వహించడం కోసం ఆధునిక సదుపాయాలతో గ్రామపంచాయతీ భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందని రహదారులు, త్రాగునీరు, విద్యుత్తు, విద్య, ఆరోగ్య రంగాలతో పాటు మహిళా సాధికారిత, గ్రామీణ పరిపాలన బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి కేవలం భవనాల నిర్మాణంతో ముగిసిపోదని వాటిని ప్రజలకు ఉపయోగపడేలా సద్వినియోగం చేయడం కూడా అందరి బాధ్యత అని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని మహిళా సంఘాలు మరింత చైతన్యంతో ముందుకు సాగి గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు హసన్పర్తి మండల పరిధిలోని అర్వపల్లి, సీతంపేట గ్రామంలో వివో భవనం, నూతన గ్రామపంచాయతీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ సంఘాల సభ్యులు గ్రామపంచాయతీ ప్రతినిధులు అధికారులు గ్రామ పెద్దలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యం: ఆరో వారానికి చేరిన 'ఊరు కోసం ఒక్కరోజు' శ్రమదానం



: గ్రామంలో పారిశుధ్య పరిరక్షణతోనే ప్రజల ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు. 'స్వచ్ఛ కమలాపూర్' సాధనే ధ్యేయంగా గ్రామంలో వరుసగా ఆరో వారం 'ఊరు కోసం ఒక్కరోజు' పేరిట శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులతో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంబేద్కర్ యువజన సంఘం, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ప్రముఖ ఆంగ్ల ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు కూరపాటి సత్యప్రకాశ్ రావు ఇందులో భాగస్వామ్యమయ్యారు. ముమ్మరంగా పారిశుధ్య పనులు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 16వ వార్డు పరిధిలోని బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ క్వార్టర్స్‌లో మురికి కాలువలను, రహదారులను శుభ్రం చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై కాలనీవాసులకు, ప్రజలకు అవగాహన కల్పించారు.

**సర్పంచ్ పబ్బు సతీష్ మాటల్లో :** "ప్రతి వారం చేపడుతున్న ఈ శ్రమదానానికి అన్ని వర్గాల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు సైతం సొంత ఊరిపై మమకారంతో తరలివచ్చి ఇందులో పాల్గొనడం అభినందనీయం అని అన్నారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై అవగాహన పెంచుకుని, తమ ఇళ్లతో పాటు గ్రామాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు." గ్రామ వికాసం కోసం జరిగిన ఈ సామూహిక శ్రమదానంలో వార్డు సభ్యులు పుల్ల ఐలయ్య, ఓస్కుల కీర్తన, రాంశెట్టి రాజయ్య, ఎండపెల్లి మల్లారెడ్డి, మౌటం నాగరాజు, పుల్ల శ్రీనివాస్, ఆవునూరి తిరుపతితో పాటు స్థానిక నాయకులు మార్క అశోక్, కాసిం, జన్ను బిక్షపతి, పిల్లి సతీష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్పర్తి పోలీసులు అరెస్టు చేసిన నిందితులకు రిమాండ్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ హసన్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో దాడి, బలవంతంగా డబ్బులు డిమాండ్ చేయడం కేసులో హసన్పర్తి పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. హసన్పర్తి పోలీస్ స్టేషన్ సిఐ ఏ. మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం పెంబర్తి గ్రామానికి చెందిన బాధితుడు ఇనుగాల కళ్యాణ్ రెడ్డి (27) వృత్తి డ్రైవర్ 09-06-2027 రోజున ముచ్చర్ల గ్రామం ఎస్సీ (మాదిగ) కులానికి చెందిన మట్టెడ సంతోష్ (చంటి) తండ్రి సారయ్య(27) ఆటో డ్రైవర్, హనుమకొండ గుండ్ల సింగారం ఎస్సీ (మాల) కులానికి చెందిన నక్క రాము తండ్రి రాజేందర్ (27) ఇరువురు నిందితులు బాధితుడు కళ్యాణ్ రెడ్డిని అడ్డగించి మీరు వివాహం చేసుకున్నారు. మాకు 500 రూపాయలు దావత్ చేసుకోవడానికి ఇవ్వండి అని అడిగారు. సదరు బాధితుడు నిరాకరించడంతో కొట్టి, భయపెట్టి 500 రూపాయలు అతని వద్ద నుండి బలవంతంగా లాక్కున్నారు. అతని మొబైల్ ఫోన్ తీసుకోవడానికి ప్రయత్నించగా అక్కడినుండి బాధితుడు వెళ్ళిపోయాడు. ఈ విషయమై శనివారం రోజు హసన్పర్తి ఇన్స్పెక్టర్ ఏ. మహేందర్ ఆధ్వర్యంలో ఎస్సై పి. గోవర్ధన్, పోలీసు సిబ్బంది ఇరువురు నిందితులను పట్టుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా కోర్టు నిందితులకు రిమాండ్ విధించి జైలుకు పంపనైనదని సీఐ ఏ. మహేందర్ తెలిపారు.




## బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్



– గోదావరిఖని(ఎన్టిపిసి, కాజిపల్లి)లోని శ్రీమయి కన్వెన్షన్ హాల్లో నేడు నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కోరారు. ఉదయం 9:00 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు. ఈ ముఖ్య సమావేశానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుగా, అలాగే ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్ రావు, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ఇంచార్జి సురేష్ షెట్కారి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొంటారని తెలిపారు. ఐడి కార్డ్ లేనివారికి అనుమతి ఉండదని, ప్రతి ఒక్కరూ తమ వెంట పాస్‌పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా తీసుకురావాలని, అక్కడే ఐడి కార్డ్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంథని నియోజకవర్గంలోని నాలుగు మండలాలు రామగిరి, కమాన్ పూర్, ముత్తారం, మంథని అధ్యక్షులు, సర్పంచులు, జిల్లా కమిటీలో ఉన్న బాధ్యులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ కందుకూరి సంజీవ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



– హన్మకొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఈసి మెంబర్ ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ కందుకూరి సంజీవ్ తల్లి కందుకూరి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం రోజు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు ఉన్నారు.

# నేడే ప్రపంచ రక్తదాత దినోత్సవం

**హనుమకొండ జిల్లాకు 8 రాష్ట్ర స్థాయి అవార్డులు**
**రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచిన**
**హనుమకొండ రెడ్ క్రాస్ రక్తకేంద్రం**
**స్వచ్ఛంద రక్తదాన ఉద్యమానికి ఘన గుర్తింపు**

ప్రపంచ రక్తదాత దినోత్సవం (జూన్ 14) సందర్భంగా ప్రకటించిన రాష్ట్ర స్థాయి రక్తదాన అవార్డుల్లో హనుమకొండ జిల్లా విశేష ప్రతిభ కనబరిచింది. స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడం, రక్తదాన శిబిరాల నిర్వహణ, అత్యధిక రక్త సేకరణ, రక్తదాతల భాగస్వామ్యం వంటి విభాగాల్లో హనుమకొండ జిల్లాకు చెందిన సంస్థలు, అధికారులు, స్వచ్ఛంద రక్తదాతలు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ రక్తకేంద్రం మొత్తం 8 రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించడం జిల్లాకు గర్వకారణమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ వెల్లడించింది.హనుమకొండ రెడ్ క్రాస్ రక్తకేంద్రం స్వచ్ఛంద రక్తదాన ఉద్యమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లడం, నాణ్యమైన సేవలు అందించడం, రక్త నిల్వలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ కృషికి గుర్తింపుగా "అత్యధిక రక్త సేకరణ చేసిన రక్తకేంద్రం" విభాగంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం దక్కించుకుంది.ఈ అవార్డు హనుమకొండ జిల్లాలోని వేలాది మంది స్వచ్ఛంద రక్తదాతల సేవా భావానికి, రక్తదాన శిబిరాలను నిర్వహించిన విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖలు, రెడ్ క్రాస్ సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమని రెడ్ క్రాస్ పేర్కొంది.

**సంస్థల విభాగంలో రాష్ట్ర స్థాయి అవార్డులు** స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణలో విశేష కృషి చేసిన విద్యాసంస్థలు రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికయ్యాయి. ఎస్.ఆర్. యూనివర్శిటీ, హనుమకొండ.

కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్), వరంగల్.

**వాగ్దేవి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, వరంగల్.**

ఈ సంస్థలు యువతలో రక్తదానంపై అవగాహన పెంపొందించి, పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలను నిర్వహించడం ద్వారా సమాజానికి విశేష సేవలందించాయి.స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణలో విశిష్ట సేవలు

సమాజంలో రక్తదాన సంస్కృతిని పెంపొందించేందుకు విశేష కృషి చేసిన క్రింది సంస్థలు, వ్యక్తులు రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందారు.

**వరంగల్ పోలీస్ కమిషనరేట్**డా. నరేందర్ రెడ్డి, డైరెక్టర్, డాఫొడిల్స్ స్కూల్, హనుమకొండ

వీరు నిర్వహించిన రక్తదాన శిబిరాలు, యువతను రక్తదానానికి ప్రోత్సహించిన విధానం రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది.

**వ్యక్తిగత విభాగంలో రాష్ట్ర అవార్డులు** నిస్వార్థ సేవా భావంతో పలుమార్లు రక్తదానం చేసి అనేకమంది ప్రాణాలను కాపాడడంలో భాగస్వాములైన క్రింది స్వచ్ఛంద రక్తదాతలు రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికయ్యారు.

జి. రామకృష్ణ అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాత.

బి. శిరీష్ కుమార్ అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాత.వీరి సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని, యువతకు స్ఫూర్తిదాయకమని రెడ్ క్రాస్ అభినందించింది.

హనుమకొండ జిల్లాకు గర్వకారణమైన 8 రాష్ట్ర స్థాయి అవార్డులు హనుమకొండ రెడ్ క్రాస్ రక్తకేంద్రం, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సేవకులు మరియు రక్తదాతల సమిష్టి కృషి ఫలితంగా జిల్లాకు మొత్తం 8 రాష్ట్ర స్థాయి అవార్డులు లభించడం విశేషమని జిల్లా పాలకవర్గం పేర్కొంది. ఈ అవార్డులు జిల్లాలో స్వచ్ఛంద రక్తదాన ఉద్యమం ఎంత బలంగా కొనసాగుతోందో తెలియజేస్తున్నాయని వెల్లడించింది.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికైన సంస్థలు, అధికారులు, రక్తదాతలు, రక్తకేంద్ర సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులను హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయ్, జిల్లా పాలకవర్గ సభ్యులు హృదయపూర్వకంగా అభినందించారు.జిల్లాలో స్వచ్ఛంద రక్తదాన ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో సహకరిస్తున్న ప్రతి రక్తదాతకు, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, సేవాభావంతో పనిచేస్తున్న రెడ్ క్రాస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**"రక్తదానం మహాదానం"** ఒక యూనిట్ రక్తం ముగ్గురు రోగులకు ప్రాణాధారంగా మారగలదని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే మహత్తర సేవలో భాగస్వాములు కావాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ పిలుపునిచ్చింది.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై ఆగ్రహం.

**తెలంగాణలో వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కాంత్.**

రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల పేరుతో తల్లిదండ్రులను తీవ్రంగా దోచుకుంటున్నాయని, ఈ పరిస్థితిని అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు ఎల్. విజయ్‌కాంత్ డిమాండ్ చేశారు.శనివారం డోర్నకల్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతున్నాయని ఆరోపించారు. గత ఏడాదితో పోలిస్తే అనేక పాఠశాలలు 20 నుంచి 40 శాతం వరకు ఫీజులు పెంచాయని, కొన్ని చోట్ల నర్సరీ విద్యార్థుల ఫీజులే లక్షల రూపాయలు దాటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజులతో పాటు యూనిఫారాలు, పుస్తకాలు, నోట్‌బుక్స్, రవాణా తదితర పేర్లతో అదనపు భారం మోపుతున్నారని, దీంతో మధ్యతరగతి, పేద కుటుంబాలు అప్పులు చేసి పిల్లల చదువులు కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు.

తమిళనాడు ప్రభుత్వం ప్రత్యేక చట్టం ద్వారా ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రిస్తుండగా, తెలంగాణలో మాత్రం ఫీజు నియంత్రణ చట్టం అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. జిల్లా స్థాయిలో ఫీజు నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి పాఠశాల తన ఫీజు నిర్మాణాన్ని బహిరంగంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అక్రమంగా ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. "విద్య వ్యాపారం కాదు.. ప్రతి బిడ్డకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు" అని పేర్కొంటూ, ఫీజుల దోపిడీ నుంచి తల్లిదండ్రులను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో బీఎస్పీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బందెల కిరణ్‌కుమార్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# తాటి చెట్టుపై నుండి పడిన గీతా కార్మికుడికి గాయాలు



రామగిరి మండలం కల్వచర్లకు చెందిన తాటి సురేష్ అనే గీతా కార్మికుడు శనివారం తాటి చెట్టుపై నుండి కింద పడడంతో గాయాలయ్యాయి. ఓ గీత కార్మికుడికి గాయాలయ్యాయి. కుల వృత్తి నిర్వహణలో భాగంగా తాడిచెట్టు పైకి ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారి కింద పడగా తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రమాదాన్ని గమనించిన తోటి గీతా కార్మికులు చికిత్స నిమిత్తం వెంటనే అతనిని పెద్దపల్లి ప్రభుత్వ దవఖానకు తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సురేష్ ను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, గౌడ కులస్థులు కోరుతున్నారు.

## మహబూబాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి.

**బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్.. కేసముద్రం యువకుడు భూక్య నవీన్ దుర్మరణం"**



మహబూబాబాద్ పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ సెంటర్ సమీపంలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. బైక్‌పై వెళ్తున్న యువకుడిని వేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.మృతుడు కేసముద్రం మండలం బడి తండాకు చెందిన భూక్య నవీన్గా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి బాధితుడిని ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే అతడు మృతి చెందినట్లు సమాచారం.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. టిప్పర్ వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటన మహబూబాబాద్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకునేలా చేసింది.

## బీఎల్ఏల అవగాహన, శిక్షణ సదస్సులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రతాప్ సాయి రెడ్డి గార్డెన్స్ లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఎల్ఏ అవగాహన, శిక్షణ సదస్సుకు కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ బిఎల్ఎ శిక్షణ కార్యక్రమ ఇంచార్జ్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీ బలోపేతనికి, ఎన్నికల ప్రక్రియ సమర్థ నిర్వహణలో బూత్ స్థాయి ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నాను. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చాను, ప్రతి బూత్ స్థాయి లో ఉన్నటువంటి ఏజెంట్లు సర్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని నకిలీ ఓటర్ల తొలగించే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పనిచేయాలని పిలుపునిచ్చారు, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ శిక్షణ సదస్సులో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, మున్సిపల్ చైర్మన్ సుహాసిని, మార్కెట్ కమిటీ చైర్మనలు, సర్పంచ్ లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపిటిసిలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## పలు వివాహాది శుభాకార్యలకు హాజరైన ఎమ్మెల్యే



బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని భారత్ గార్డెన్స్ లో బాన్సువాడ మాజీ ఎంపీపీ ఎజాజ్ సోదరుడు జకీ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ ఏం బి ఫంక్షన్ హాల్లో బాన్సువాడ పట్టణ వాస్తవ్యులు సర్దార్ మనుమరాలు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బోధన్ పట్టణ కేంద్రంలోని ఎన్ ఎన్ ఫంక్షన్ హాల్లో కోటగిరి నాయకులు బాబు ఖాన్ సోదరుడు రిజ్వాన్ ఖాన్ వివాహ విందుకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ. స్వామివారి నిత్య రాబడి రూ.45.30 లక్షలు



-ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సెలవుల దినాలు కావడంతో కొండపైన భక్తులతో కిటకిటలాడింది. హైదరాబాద్ సహా రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీ కారణంగా కొండ కింద లక్ష్మీ పుష్కరిణి, అన్నదాన సత్రం,కళ్యాణ కట్ట, సత్యనారాయణ వ్రత మండపం, పార్కింగ్ ఏరియా, కొండపైన బస్ స్టేషన్, ప్రసాద క్యూలైన్లు, భక్తులతో నిండిపోయింది. భక్తుల రద్దీ కారణంగా స్వామివారి ధర్మదర్శనానికి రెండు గంటలు ప్రత్యేక దర్శనానికి గంట టైం భక్తులు పట్టిందన్నారు. ఆలయంలో జరిగే సుదర్శన నారసింహ హోమం, సువర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం, వేద ఆశీర్వచనం, సాయంత్రం స్వామివారి వెండి జోడు మ్రొక్కు సేవలో పాల్గొని, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. అనుబంధాలయమైన పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. స్వామివారి ఆలయ నిత్య రాబడిలో భాగంగా శనివారం రోజున రూ.45,30,856,ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాకేష్ కుమార్ చార్యులు ,నరేష్ కుమార్ చార్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ పరామర్శ

రామగిరి ముత్తారం మండలాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను శనివారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పరామర్శించారు. ముత్తారం మండల కేంద్రశీలో పెండం గణేష్ సతీమణి స్వప్న, రామగిరి మండలం బేగంపేటలో కెక్కర్ల రాజయ్య, చందనాపూర్ లో పొన్నం సారయ్య ఇటీవల కారణాలతో మృతి చెందగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, మాజీ జడ్పీటీసీ ఎల్లె శశిరేఖ రామ్మూర్తి, సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కోరకొప్పుల నీరజా తులసీరామ్ గౌడ్, ఉప సర్పంచ్ సందెల రేణుక కుమార్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేందర్, గొల్లపల్లి రాయమల్లు, కల్వల శంకర్, మోహన్, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com